







# కీలకమని మరిచారా..!

**దిశా సమావేశానికి కూటమి ప్రజా ప్రతినిధులు డుమ్మా**

**ఎంపీ అవినాష్ అధ్యక్షతన చర్చించేందుకు విముఖత**

**వైసీపీ నేతలు మాత్రమే హాజరు**

**కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షకు కీలక వేదిక**

**అయినా ముఖం చాటేసిన ఎమ్మెల్యేలు..**

**పథకాల అమలు తీరుపై వివరించిన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

**జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం కాస్తా వైసీపీ సమావేశంగా మారిపోయింది. కేవలం ఆ పార్టీ నేతలు మాత్రమే హాజరయ్యారు. కూటమి ప్రజా ప్రతినిధులు ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ఒక్కరు కూడా హాజరు కాలేదు. దిశాకు చైర్మన్ గా ఎంపీ అవినాష్ రెడ్డి కొనసాగుతుండటంతోనే కూటమి ఎమ్మెల్యేలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. మొదటి సమావేశం తరహాలోనే నేటి సమావేశం కూడా మమ అనిపించారు.**

జిల్లా అభివృద్ధి.. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు.. సాధించవలసిన నిధులు వంటి కీలక అంశాల్లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) ఎంతో కీలకం. ఈ కమిటీకి స్థానిక ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి చైర్మన్‌గా కొనసాగుతుండగా మెంబర్ సెక్రెటరీగా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వ్యవహరిస్తారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు సభ్యులుగా కొనసాగుతారు. ప్రతి మూడు మాసాలకు ఒకసారి ఈ కమిటీ సమావేశమై జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, అమలు తీరు, నిధుల విడుదల, జిల్లా అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు వంటి వాటపై సమగ్రంగా చర్చించి కేంద్ర ప్రభుత్వానికి అవసరమైన ప్రతిపాదనలు పంపవలసి ఉంటుంది. అయితే జిల్లాలోని వైసీపీ – కూటమి ప్రజా ప్రతినిధుల ఆధిపత్య పోరుతో దిశ సమావేశం మొక్కుబడిగా, ఒక పార్టీ సమీక్షగా మారిపోతోంది. దిశాకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి చైర్మన్‌గా వ్యవహరిస్తుండటంతో

2లో..

## సమన్వయంతోనే
# జిల్లా అభివృద్ధి

**దిశా చైర్ పర్సన్, కడప పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి**

**జిల్లాలో 12 వేల ఎకరాల్లో ఉల్లి సాగు**

**ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది: కలెక్టర్**

**జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశా) సమీక్ష సమావేశం**

కడప ప్రతినిధి -మేజర్ న్యూస్

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, కార్యక్రమాలు పేదలకు సక్రమంగా అందించేలా ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కడప పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ చైర్ పర్సన్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్, దిశా మెంబర్ సెక్రెటరీ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో దిశా చైర్పర్సన్ కడప ఎంపీ అవినాష్‌రెడ్డి

2లో..




## మడువంక..
# బీభత్సం...



**జలదిగ్బంధంలో గ్రామాలు**

**ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఆర్డిఓ సాయి శ్రీ**

**వరదనీటిలో దిగి తాహాశీల్దార్ పరామర్శ**

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** గతంలో ఎన్నడూ లేని విధంగా మడువంక వరద నీటితో బీభత్సం సృష్టించింది ఆ ప్రవాహం గ్రామాలను ముంపుకు గురి చేసింది శనివారం తెల్లవారుజామున పర్లపాడు, అర్కటవేముల గ్రామాల్లోని ఎస్సీ కాలనీలు నీట మునిగాయి నాలుగు అడుగుల మేర వరద ప్రవాహం కాలనీలోని ఇండ్లలోకి ప్రవేశించాయి ఒకసారిగా మడువంక ప్రవాహం గ్రామాల్లోకి రావడంతో ఎస్సీ కాలనీ ప్రజలు ఆందోళన చెందారువరద నీటితో నివాస గృహాల్లోని నిత్యవసర వస్తువులు బియ్యం తడిసిపోయాయి ఇళ్ల వద్ద ఉన్న మేకలు గొర్రెలు,పశువులువరదనీటీప్రవాహానికి కొట్టుకొని పోయాయని ఆ కాలనీ ప్రజలు వాపోయారు ఇంతటి తీవ్రమైన వరద ప్రవాహం ఎప్పుడూ చూడలేదని ఆ గ్రామలప్రజలు తెలిపారు పర్లపాడు గ్రామంలోని కొత్తపల్లెకు వెళ్లే దారిలోని ఎస్సీ కాలనీ అర్కట వేముల గ్రామం పొట్టిపాడు రోడ్లులోని ఎస్సీకాలనీ అంకాలమ్మ దేవాలయం వద్ద ఉన్న ఎస్సీ కాలనీ వరద నీటితో నీటమునిగాయి కొత్తగా నిర్మించిన సచివాలయం వరకు నీటి ప్రవాహం కొనసాగింది పైతట్టు ప్రాంతాలైన జమ్మలమడుగు మండలం ఉప్పలపాడు దగ్గర నుండి పెద్దమడియం మండలం మీదుగా మడువంక ప్రవహిస్తుంది శుక్రవారం అర్ధరాత్రి తర్వాత కురిసిన భారీ వర్షాలకు పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరింది రాజుపాళెం మండలంలో తక్కువ వర్షపాతం 12.2 మిమి నమోదైన పై తట్టు ప్రాంతాల లో కురిసిన భారీ వర్షానికి మడువంకలో ఎక్కువ వరద నీరు వార్త 3వ పేజీలో




## ఆర్టీపీపీలో యూనియన్ల మధ్య...
# ఘర్షణ

ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:

**జేపసీ వర్సెస్ టిఎన్టియుసి, బీఎంఎస్ యూనియన్లల మధ్య ఘర్షణ**

**టిఎన్‌టియుసి యూనియన్ నాయకులకు స్వల్ప గాయాలు**

**జేపసీ కార్మిక సంక్షేమం కోసం క్షమాపణ చెప్పడంతో సద్దుమణిగిన సమస్య**

**యూనియన్ల మధ్య ఘర్షణ తోపులాటలతో ఉలిక్కిపడ్డ ఆర్టీపీపీ**

**ఐక్య పోరాటానికి సిద్ధం**

3లో

## వర్షాలకు పంట నష్టపోయిన
# రైతులను ఆదుకోవాలి

**ఎకరాకు రూ. 30 వేలు నష్టపరిహారం చెల్లించాలి**

**ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి**

వేంపల్లె, మేజర్‌న్యూస్:



2లో

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
ఆదివారం
21 సెప్టెంబర్ 2025

# వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ అధికారులు, రైతులతో కలిసి దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. ప్రభుత్వ పనితీరు, మరోవైపు ప్రకృతి వైపరీత్యంతో రైతు లబోదిబోమంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన వరిపంటలో ఒక గింజ కూడా దక్కే పరిస్థితి లేదన్నారు. భారీ వర్షాలకు మొత్తం పంట నీళ్ళలో తడిసి ముద్దైందన్నారు. అలాగే వంగ, బెండ, టమోటా తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోకుంటే వీరికి ఆత్మహత్యలే శరణ్యమని, నష్టపోయిన పంట వివరాలను వెంటనే తెప్పించుకొని ఎకరాకు రూ. 30 వేలు చొప్పున పంట నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ప్రభాకర్ రెడ్డి, ఏఓ శివశంకర్ రెడ్డి, ఏఎఓ సురేఖ, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కీలకమని మరిచారా?

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని కూటమికి చెందిన కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి ఆదినారాయణ రెడ్డి(బీజేపీ), ఎమ్మెల్సీ బి రామగోపాల్ రెడ్డిలు దిశా సమీక్షలకు దూరంగా ఉంటున్నారు. శనివారం జరిగిన సమావేశానికి కేవలం ఎంపీ అవినాష్ తో పాటు వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కడప జడ్పీ చైర్మన్ రామ గోవిందరెడ్డి, కడప నగర మేయర్ సురేష్ బాబులు మాత్రమే హాజరయ్యారు. దీంతో దిశా సమావేశం కాస్త వైసీపీ ప్రజా ప్రతినిధుల సమావేశంగా కనిపించింది. వాస్తవానికి దిశ సమావేశం కీలకమైన వేదిక. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, కార్యక్రమాలు పేదలకు సక్రమంగా చేరుతున్నాయా? లేదా?, ఏదైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా?, జిల్లాకు రావాల్సిన నిధులు ఏ విధంగా తీసుకురావాలి వంటి అంశాలపై చర్చించే అవకాశం ఉంది. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, పంచాయతీ రాజ్ సంస్థలు, మున్సిపల్ బాడీ, స్థానిక సంస్థలలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులందరి మధ్య మెరుగైన సమన్వయం ఉండేలా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ ఈ దిశా ప్రధాన ఉద్దేశ్యం. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి అమలు చేసేందుకు కృషి చేయాలి. ముఖ్యంగా ఉపాధి హామీ, హౌసింగ్, డ్వామా, ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన, పంచాయతీరాజ్ ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, హౌసింగ్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వ్యవసాయ శాఖ ఈ నామ్ మార్కెటింగ్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, సాయిల్ హెల్త్ ఫర్టిలిటీ పథకం, పొలంబడి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, పీఎం కిసాన్, పరంపరాగత్ కృషి వికాస్ యోజన, గ్రామీణ నీటి పారుదల వ్యవస్థ, నేషనల్ అనిమల్ డిసీస్ కంట్రోల్ ప్రోగ్రాం, నేషనల్ అనిమల్ ఇన్సిమినేషన్ ప్రోగ్రాం, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, నేషనల్ హైవేస్ వంటి వాటిపై కీలకంగా చర్చించాల్సి ఉంది. కేంద్రం నుంచి నిధుల విడుదల, జిల్లాల అమలు తీరుపై చర్చించి వాటిని మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దిశా సమావేశం నిర్ణయాలు చేయాల్సి ఉంది. ఇంతటి కీలకమైన ఈ సమావేశాన్ని జిల్లా ప్రజా ప్రతినిధులు నవ్వులపాలు చేస్తున్నారు. మొదటి సమావేశం ఎలా ఉన్నా రెండవ సమావేశం కూడా మొక్కుబడిగానే సాగింది. కేవలం జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లాలో అమలవుతున్న పథకాలు, వాటి పురోగతి, నిధుల విడుదల వంటి వాటిపై సమావేశంలో వివరించారు. తమకు మరో సమావేశంలో అవకాశం లభించదని భావనతో వైసీపీ ప్రజా ప్రతినిధులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఉల్లి రైతులకు గిట్టుబాటు ధరతోపాటు యూరియా నిల్వలు, ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అక్రమాలు, మైనింగ్ అక్రమ తవ్వకాలు, హౌసింగ్ నిర్మాణాలు, పెండింగ్ బిల్లులు, ఎన్ఆర్ఈజీఎస్ పనుల నిర్వహణలో రిజర్వేషన్ పద్ధతిని పాటిస్తూ.. సర్పంచులు, ఎంపీటిసీలు, జెడ్పిటిసిలకు అవకాశం కల్పించాలని కోరడం, మైక్రో ఇరిగేషన్ సబ్సిడీ, జాతీయ స్థాయిలో చీనీ మార్కెటింగ్, జలజీవన్ మిషన్ అమలు వంటి వాటిపై జరిగిన చర్చలో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సమగ్రంగా వివరించారు.

**నేతలు పునరాలోచించాలి....**

అయితే కీలకమైన ఈ సమావేశానికి కూటమి ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవటం వెలితిగా కనిపించింది. కేవలం దిశా సమావేశానికి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి చైర్మన్ గా వ్యవహరిస్తుండటంతోనే ఐదుగురు ఎమ్మెల్యేలు హాజరు కానట్లు స్పష్టంగా తెలుస్తోంది. కూటమి ప్రజాప్రతినిధుల ఆలోచన ఎంతవరకు సమంజసమో ఆలోచించాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పలు పథకాల కింద నిధులు ఇస్తున్నప్పటికీ వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవడం లేదని వాదనలేకపోలేదు. సకాలంలో ప్రతిపాదనలు పంపడంలో కొంత జాప్యం జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. అదే క్రమంలో ఉపాధి హామీ కూలీలకు రూ.100 కోట్లకు పైగా బిల్లులు అందాల్సి ఉంది. ఈ తరుణంలో దిశ సమావేశాన్ని కీలక వేదికగా మార్చుకొని ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి కేంద్ర పథకాలపై ప్రత్యేక దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కానీ జిల్లా నేతలు పార్టీల వారీగా విడిపోయి ఒకరి అధ్యక్షతన ఇంకొకరు సమావేశం అయ్యేందుకు కూడా ఇష్టపడటం లేదు. ఇది జిల్లా అభివృద్ధికి అవరోధంగా మారే అవకాశం ఉంది. ఇప్పటికైనా నేతలు స్పందించాలి. కీలకమైన వేదికలను ఉపయోగించుకొని జిల్లా అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందించడంలో చర్చించి నిర్ణయాలు తీసుకోవలసి ఉంది. ఆ దిశగా ప్రజా ప్రతినిధులు అడుగులు వేయాలి.

# సమన్వయంతోనే జిల్లా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే దాసరి సుధా, కడప నగర మేయర్ సురేష్ బాబు, జడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవింద రెడ్డిలు హాజరయ్యారు. ముందుగా కడప పార్ల మెంటు సభ్యులు అవినాష్ రెడ్డి మాట్లాడుతూ దిశా కమిటీ సమీక్ష సమావేశం జిల్లాలో రెండవసారి నిర్వహించడం జరుగుతోంద న్నారు. దిశా కమిటీ సుపరి పాలనతో ముందడుగు వేయడానికి కీలకమైన అంశం అని, దీని ద్వారా దేశంలోని ప్రతి గ్రామాన్ని సమర్థవం తంగా కేంద్ర ప్రభుత్వం పథకాలు పర్యవేక్షించేలా చేస్తుందన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను మానిటరింగ్ చేయడం కోసం ఈ దిశ కమిటీ ఏర్పాటు అయిందని ఈ పథకాల లో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించి వాటిని ప్రజలకు చేరవేయాలని ముఖ్య ఉద్దేశంతో ఏర్పాటు అయిందని తెలిపారు.జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంగా పనిచేయాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రావాల్సిన నిధులు ఏ విధంగా తీసుకురావాలి అనేది ఈ కమిటీ ద్వారా చర్చించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, పంచాయతీ రాజ్ సంస్థలు, మున్సిపల్ బాడీ, స్థానిక సంస్థ లలో ఎన్నికైన ప్రజా ప్రతినిధులందరి మధ్య మెరుగైన సమన్వయం ఉండేలా జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.

**ఉల్లి రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది..**

ఈ కమిటీ ద్వారా ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న అరటిపంట కు క్రాప్ ఇన్సూరెన్స్ కోసం ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఉల్లి రైతులకు గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయని, ఉల్లి మార్కెటింగ్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకు స్పందనగా.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 12 వేల ఎకరాల్లో ఉల్లి సాగులో ఉందన్నారు. మన జిల్లాలో పండే ఉల్లి పంటను పూర్తిస్థాయిలో విదేశాలకు ఎగుమతులు చేసుకోవడం జరుగుతుంది. మనం ఉపయోగించే ఉల్లి దిగుమతి చేసుకోవడం జరుగుతోంది. అయితే అంతర్జాతీయ మార్కెట్‌లో ఉల్లి ఎగుమతులకు అడ్డంకులు రావడంతో, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా.. ఉల్లి రైతులకు, వ్యాపారులకు ఎదురవుతున్న ప్రతికూల పరిస్థితులను అధిగమించే చర్యలను చేపడుతున్నామన్నారు.

**ఉపాధి హామీ అక్రమాలపై ఎంపీ అసంతృప్తి..**

ఉపాధి హామీ పనుల్లో సిబ్బంది అక్రమాలకు పాల్పడినా, తప్పుడు బిల్లులు, తప్పుడు మస్టర్ రికార్డులు నమోదు చేసినా వారిపై చర్యలు తీసుకోవడంపై.. ఎం పీ అవినాష్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. అందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ తప్పు చేసిన వారు ఎవరైనా సరే.. శాఖాపరమైన చర్యలు తప్పవని, ఆ మేరకు అక్రమాలకు పాల్పడే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డ్వామా పిడికి ఆదేశాలు జారీచేశారు. జిల్లాలో అక్రమ మైనింగ్ జరుగుతోందన్న ఫిర్యాదులు అందుతున్నాయని మైనింగ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, అక్రమ మైనింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ అవినాష్ రెడ్డి కోరారు. రిజిస్టర్ చేసుకుని, అనుమతి పొందిన వారికే.. తవ్వకాలకు అనుమతి ఇస్తే రాయల్టీ ద్వారా ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉపయోగపడుతుందన్నారు. కడప నగ రంలో 21 వేలమంది పేదలకు హౌసింగ్ పథకం ద్వారా ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని, అయితే ఇంత వరకు గృహ నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయని ఎక్కడ లోపం ఉందని కడప నగర మేయర్ సురేష్ బాబు సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే బి.మఠం, బద్వేలు మండల పరిధిలో కూడా పేదలకు మంజూరైన గృహాలు అసంపూర్తిగా ఉన్నాయని, పేదలు అవస్థలు పడుతున్నారని, త్వరితగతిన పెండింగ్ పనులను పూర్తి చేయాలని బద్వేలు ఎమ్మెల్యే డా. సుధా కోరారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

**మూడు నెలలకు ఒకసారి దిశ..**

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశా కమిటీ సమావేశం అవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయి.. వాటిలో లోపాలు ఉంటే ఏ విధంగా సరిదిద్దుకొని వాటిని పరిష్కరించుకోవాలన్నది ప్రజలకు అందించాలని ఈ కమిటీ ఏర్పాటు అయిందని తెలిపారు. ఈ కమిటీ ద్వారా ప్రజాప్రతినిధులు పలు సలహాలు సూచనలు తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి వెల్లడించడం జరుగుతుందన్నారు.మొదటి సమావేశంలో తీసుకున్న సమస్యలపై యాక్షన్ ప్లాన్ రిపోర్ట్ తయారు చేసి నివేదించడం జరిగిందన్నారు. జిల్లాలో దాదాపు అన్ని గ్రామాల్లో 95% సిమెంట్ రోడ్లు పూర్తి చేశామన్నారు. మిగిలిన18 గ్రామాల్లో 250 జనాభా ఉన్న గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద రోడ్లు పూర్తి చేస్తామన్నారు.రైతులకు అత్యంత ఉపయోగకరమైన ఉద్యాన పంటలకు అవసరమైన మైక్రో ఇరిగేషన్ పరికరాలను అందివ్వడం జరుగుతోందన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. అవసరం ఉన్న ప్రతి రైతుకు బిందూసేద్య పరికరాలు అందజేస్తామని తెలిపారు. హార్టికల్చర్ లో 60 వేల ఎకరాల్లో లక్ష్యం నిర్దేశించుకున్నామని ఇందుకు ప్రతి గ్రామం లో రైతులను ప్రోత్సహించడానికి ప్రజాప్రదినిదులు కోరారు.డ్రిప్ వ్యవసాయం ద్వారా ఎస్.సి, ఎస్టీలకు 100% రాయితీస్తున్నామని ఇతరులకు 90% సబ్సిడీ వస్తుందని అన్నారు.మినీ గోకులాల నిర్మాణం కోసం.. మండలానికి 50 పరిమితికి మించి అవసరాన్ని బట్టి మంజూరు చేయడం జరుగుతుందని.. ఈ విషయంలో ప్రజాప్రతినిధులకు ఎలాంటి సంశయం అవ సరం లేదన్నారు. జాతీయ స్థాయిలో చీనీ దిగుబడి మార్కెటింగ్ చేసుకునే వెసులుబాటుతో ఈనాం పద్ధతిని జిల్లాలో అవలంభిస్తున్నాం. రైతులు, ట్రేడర్లు నష్టపోకుండా ఈనాం పద్ధతిని అమలు చేస్తున్నాం. మార్కెటింగ్ నిర్వహణలో దక్షిణ భారత దేశంలోనే చీనీ పంటకు పులివెందులను ఒక ప్రసిద్ధ వేదికగా తీసుకురావడం జరుగుతోందన్నారు. ఈ కమిటీ సభ్యులు సమావేశంలో లేవనెత్తిన అంశాలన్నిటిని నోట్ చేసుకున్నామని వాటిపై దృష్టి కేంద్రీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు.

**జగనన్న కాలనీ లబ్ధిదారుకు బిల్లులు అందేలా చూడాలి..**

ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ఉపయోగపడే పనులను అనుమతులను సత్వరం పొందేలా అధికారులు కృషి చేయాలన్నారు. జగనన్న కాలనీలలో లబ్ధిదారుకు బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. మండలాలు, గ్రామాల్లో పంచాయతీ మున్సిపల్ మండల తీర్మానం మేరకు పనులు చేపట్టాలని కోరారు. గ్రామ సభల్లో ప్రతిపాదించిన సిసి రోడ్లు, కాలువ నిర్మాణాలకు సంబంధించి ఎక్కడెక్కడ పనులు చేపట్టిన వివరాలను ప్రజాప్రతినిధులకు అందించాలని కోరారు. అంతకుముందు సమావేశం ప్రారంభంలో వివిధ శాఖల జిల్లా అధికారులు జిల్లాలో పురోగతిలో ఉన్న అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించారు... డ్వామా 2025- 26 సం రానికి ఏడు నియోజకవర్గాలకు సంబంధించి 1750 పనులు లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటి వరకు 810 పనులకు ఆమోదం తెలిపారు. వేతన కూలీల కింద 132 కోట్లు చెల్లించామన్నారు. ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన (పి.ఎం.కె.ఎస్.వై) పథకం కింద 9 మండలాలలో 39,613 హెక్టార్లలో 20 కోట్లతో అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద కడప మినహా 6 నియోజకవర్గాల్లో 24 పనులకు సంబంధించి 21 పనులు పూర్తికాగా 89 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి గ్రామసభ యోజన 2023-24 సంబంధించి బద్వేల్, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల నియోజకవర్గాల్లో 20 పనులకు గాను 24 కోట్లు ఖర్చు చేయగా ఇందులో 6 పనులు పూర్తికాగా 12 పనులు పురోగతిలో ఉన్నాయి. నేషనల్ రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఏజెన్సీ కింద బద్వేలు, కమలాపురం, మైదుకూరు, రాజంపేట నియోజకవర్గాల్లో 11 పనులు 15.68 కిలోమీటర్లు రోడ్లు పురోగతిలో ఉన్నాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా రాజంపేటతో కలిపి ఏడు నియోజకవర్గాల్లో అర్బన్‌కు సంబంధించి 88342 ఇల్లులు, గ్రామాలకు సంబంధించి 3097 ఇల్లులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి అని తెలిపారు. 2025-26వ సంవత్సరానికి సంబంధించి ఈనామ్ కడప అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ద్వారా 6,140 మంది రైతులు లబ్ధి పొందగా 102 కోట్ల వ్యాపారం జరిగిందన్నారు. ఉమ్మడి జిల్లాలో 7214 సాయం హెల్త్ కార్డు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పొలంబడి పథకం కింద ఉమ్మడి జిల్లాలో 2024 ఖరీఫ్ కు సంబంధించి 218680 ఆర్థిక లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. 2024-25 సంవత్సరానికి పిఎం కిసాన్ పథకం కింద ఉమ్మడి జిల్లాలో 1,77,107 మంది రైతులకు 70 కోట్లు లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. జల్ జీవన్ మిషన్ పథకం కింద 9916 కోట్లతో 1168 పనులకు గాను 1137 పూర్తి కాక మిగిలినవి వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో దిశా కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, మండల అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీ చైర్మన్,ఎంపీటీసీలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సిబ్బందికి జీతాలు చెల్లించడంలో నిర్లక్ష్యం

### చెవిలో పూలతో వినూత్న నిరసన




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య, వివిధ కార్మిక సిబ్బందికి జీతాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఏఐటియూసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా మండిపడ్డారు. శనివారం కార్యలయం ఎదుట చెవిలో పూలతో వినూత్న నిరసన తెలిపారు. గత ఐదు నెలలుగా వేతనాలు అందక పోవడంతో పండగ పూట పస్తుండాల్సిం దేనా? అంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పదిరోజుల నుంచి అవిగో ఇవిగో వేస్తామంటూ స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛదివస్ ప్రచార ఆర్భాటాలపై ఉన్న శ్రద్ధ వేతనాలు చెల్లించడంలో ఎందుకు లేదని నిలదీశారు. వీరి కుటుంబాల జీవనం ఎలా గడవాలని ఆవేదన వెలిబుచ్చారు. అంతేకాకుండా గత 15 నెలల పిఎఫ్ డబ్బులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. మరో తురుకపాళెం చేయొద్దని, వెంటనే కార్మిక సిబ్బందికి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు సునీల్, మల్లేష్, బాలాజీ, పంచాయతీ కార్మిక యూనియన్ నాయకులు ప్రకాశం, బాబు, కిషోర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## నరసన్నపల్లెలో ముగిసిన టీటీడీ వారి ధార్మిక సమావేశాలు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని నరసన్నపల్లె గ్రామంలో ఈనెల 16 నుంచి ప్రారంభమైన టీటీడీ వారి ధార్మిక కార్యక్రమాలు నేటితో ముగిసాయి.చివరి రోజైనా శనివారం రాత్రి మహిళామృతులచే కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు.అలాగే ఉపన్యాసకులు చాపాడు వెంకటసుబ్బారెడ్డి చేసిన ధార్మిక ఉపన్యాసం భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు,పెద్ద ఎత్తున గ్రామస్తులు హాజరయ్యారు.

## ఆర్టీపీపీలో యూనియన్ల మధ్య ఘర్షణ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండలం కలమల్ల గ్రామం పరిధిలో ఉన్న ఆర్టీపీపీ మెయిన్ గేటు వద్ద శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఏపీ ఎస్సీ జేఏసీ వర్సెస్ టిఎన్టియుసి బిఎంఎస్ ల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది.ఈ ఘర్షణలో టిఎన్టియుసికి చెందిన మనోహర్ పులి సుధాకర్ రెడ్డి స్వల్ప గాయాలైనది ఒకసారిగా ఆర్టీపీపీ గెట్టి వద్ద కార్మిక సంఘాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది.పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు జేఏసీ ఆధ్వర్యంలో 23 యూనియన్లు కలిసి తమ డిమాండ్ల సాధన కోసం ధర్నా చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వంలో భాగమైన ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస యూనియన్ 445, తెలుగునాడు విద్యుత్తు కార్మిక యూనియన్లు సంయుక్తంగా ప్రభుత్వంనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నాయి. ఇప్పటివరకు ఈ ఉద్యమానికి దూరంగా ఉన్న రెండు యూనియన్లు సంబంధం లేకుండా వేరు ధర్నా నిర్వహించాయి. గత కొన్ని రోజులుగా రెండు వర్గాల మధ్య పోటాపోటీగా జరిగిన ధర్నాలు నిరసనలు జరుగుతున్నాయి. శనివారం జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు అనంతరం జేఏసీ లో ఉన్న ఉద్యోగ కార్మిక నాయకులు విధులకు వెళుతుండగా అక్కడ గేటు వద్ద నిరసన చేస్తున్న టిఎన్టియుసి బిఎంఎస్ యూనియన్ల వారు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఒకసారిగా ఘర్షణకు దారితీసి పలువురు గాయపడ్డారు. ఈ ఘర్షణలో తోపులాట భారీగా జరిగింది పెద్ద ఎత్తున కార్మికుల ఉద్యోగులు మోహరించారు. టిఎన్టియుసికి చెందిన మనోహర్ కు చేతికి గాయం కాగా, పులి సుధాకర్ రెడ్డికి మెడకు గాయమైంది. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం ఇరువురి నాయకులను కలమల్ల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్మిక సంఘాల నాయకులతో పోలీసు అధికారులు జరిపిన చర్చల ఫలితంగా ఐక్య కార్యచరణ ఉద్యమానికి సంఘాల నేతలు అంగీకరించడంతో వివాదం సర్దుమనిగింది.



# మడువంక బీభత్సం...

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి చేరిందిముంపు గ్రామాలైన పర్లపాడు అర్కటవేముల గ్రామాల్లో నిఎస్సీ కాలనీలలో జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి సాయి శ్రీ రాజుపాళెం తాహశీల్దార్ మనోహర్ రెడ్డిలు పర్యటించారు బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు ముంపుకు గురైన ఎస్సీ కాలనీలలో వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ట్రాక్టర్లో ఆర్డీవో తాహశీల్దార్ పర్యటించాల్సి వచ్చింది జిల్లా కలెక్టర్ కు మడువంక వరద నష్ట వివరాలను తెలియజేసి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందేలా చూస్తామన్నారు ఆర్డీవో పర్యటనలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు మడువంక వరదతో నీట మునిగిన ఎస్సీ కాలనీ ప్రజలను అన్ని విధాల ఆదుకోవాలని ఆర్డిఓకు తెలిపారు పంట పశు నష్టం వివరాలను సేకరించాలన్నారు ఇండ్లలో నీరు చేరి ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలకు వెంటనే ఆర్థిక సహాయం అందించేలా చూడాలని తెలిపారు ముంపు గురైన గ్రామాల సమస్యలను ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి దృష్టికి తీసుకువచ్చామన్నారు వెంటనే ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ఆర్డీవోతో ఫోన్లో మాట్లాడి ఇక్కడిసమస్యను తెలియజేసినట్లు తెలిపారు ముంపు గురైన బాధిత కుటుంబాలకు మాజీ జెడ్పిటిసి సభ్యులు భోజన సదుపాయాలను ఏర్పాటుచేశారు రాజుపాళెం-వెంగళాయపల్లె గ్రామాల మధ్య మడువంక లో లెవెల్ కాజ్ వే పై వరద ప్రవాహం భారీగా ఉండడంతో ప్రొద్దుటూరు-ఆళ్లగడ్డ ఆర్టీసీ బస్సులను పూర్తిగా నిలిపివేశారు సోమాపురం వెంగళాయపల్లె గ్రామాల సమీపం వరకు మడువంక వరద ప్రవహించింది రోడ్లపై గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రవాహంఉధృతి భారీగా కనిపించింది మండల కేంద్రమైన రాజుపాళెం పెట్రోల్ బంకు వద్ద వరకు నీటి ప్రవాహం వచ్చి చేరింది వంక ఇరువైపుల సాగైనపంట పొలాలు పూర్తిగా నీట మునిగిపోయాయి వరి పత్తి మినుము జొన్న కంది పంటలు నీట మునిగాయి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించింది ఆర్కటవేముల గ్రామం లోని ఎస్సీ కాలనీ ప్రజలకు గ్రామ



సర్పంచ్ ప్రభావతి భర్త వెంకట సుబ్బన్న ఆధ్వర్యంలో భోజన సదుపాయాలు అందించారు మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి వరద బాధితులను పరామర్శించారు నడుము లోతు నీటిలో దిగి తాహశీల్దార్ మనోహర్ రెడ్డి ముంపుకు గురైన ఎస్సీ కాలనీలో ఉదయం నుండి పర్యటించి బాధితుల సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు ఆర్డిఓ ఆదేశానుసారం ముంపు గురైన ఇండ్ల వివరాల సేకరణ పశు నష్టం తాగునీరు పారిశుద్ధ్యం తదితర కార్యక్రమాలను పర్యవేక్షించారు ఆయనతోపాటు మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారులు రామ్మోహన్ రెడ్డి అశోక్ కృష్ణమూర్తి శేఖర్ యల్లారెడ్డి గ్రామ సహాయకులు వరద బాధితులకు సహాయ సహకారాలు అందించారు డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ పారిశుద్ధ పనులను పర్యవేక్షించారు.



## బుడద రోడ్డుపై నడిచేదెలా?

### రిమ్స్ లో దగదగా మెరిసే భవనాలు, దరిద్రమైన రోడ్లు
### రిమ్స్‌లో రోడ్డును వేయండి - ఆర్‌సిపి మడగలం ప్రసాద్



**రిమ్స్ మేజర్‌న్యూస్:** అసలే రోగులు వివిధ జబ్బులతో ఆసుపత్రికి వస్తే వర్షాలు కురుస్తున్న రోజుల్లో నడవడానికి ఏమాత్రం సాధ్యపడని రోడ్లపై పేషంట్లను స్ట్రక్చర్లపై, వీల్ చైర్ లపై అవతలికి, యువతలకి ఎలా తీసుకుపోవాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ ప్రశ్నించారు. శనివారం రిమ్స్ ఓపి పరిసర ప్రాంతాలలో ఆయన తన బృందంతొ కలసి పర్యటించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన రిమ్స్ జనరల్ హాస్పిటల్ నందు వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది రోగులు వైద్యం పొందుతున్నారని అప్పటికే అడ్మిషన్ లో ఉన్న రోగులు మెరుగైన వైద్యం కోసం పక్క బ్లాక్ లో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి వెళ్లడానికి రోడ్డు మార్గం సరిగా లేదని వర్షాలు కురిసిన సందర్భంలో ఆ దారి నడవడానికి ఎంతో కష్టంగా ఉంటుందని అలాంటిది రోగులను స్ట్రక్చర్లపై, వీల్ చైర్‌లపై ఎలా తరలించక పోవాలని ఆయన ప్రశ్నించారు. కోట్ల రూపాయలుతొ అందమైన భవనాలను నిర్మించిన ప్రభుత్వాలు అధికారులు పేషెంట్లు నిత్యం నడిచే రోడ్లను వేయలేకపోవడం ఎంతో విచారమని సంబంధిత అధికారులు దీనిపై దృష్టి పెట్టి రోడ్డును వేసి రోగులకు మెరుగైన సేవలు అందే విధంగా చూడాలని ఆయన కోరారు.కార్యక్రమంలో విజయ్ కుమార్,తులసి రామ్ పాల్గొన్నారు.

**SURNAME CHANGE**

I, SARASWATHI PAVITHRA, W/o.SARASWATHI NARASIMHA RAJU, Resident of D.No.38/160-3,Buddayapalli,Chinnachowk, Kadapa, Y.S.R Dist, A.P.I swear that my son Saraswathi Narahareendra Raju was born on 03.04.2010 at M.C.H.Center, TADIPATRI. But at the time of delivery birth Particulars were wrongly informed to the M.C.H.Center,Tadipatri authorities as mentioned below. Child Name S. Narahareendra Raju (Wrong), SARASWATHI NARAHAREENDRA RAJU (Correct), Father Name NARASIMHA RAJU (Wrong), SARASWATHI NARASIMHA RAJU (Correct),Mother Name P.PAVITHRA (Wrong), SARASWATHI PAVITHRA (Correct).

**ఆంధ్రా యూనివర్శిటీ**

ఆన్ లైన్ డిగ్రీ

- B.A. (History, Economics, politics)
- B.Com. (commerce)

ఆన్‌లైన్ పీజీ

- M.A. English
- M.A. Economics
- M.A. Political Science
- M.Com.,MBA.,MCA.

ఆథరైజ్డ్ స్టడీ ఎగ్జామ్ సెంటర్

**S.V. Online & Distance Education**

Beside post office, Ravindra Nager, Kadapa.
Cell : 9505046850, 7995999061.

# ‘ఓట్ల దొంగ’లను తరిమి కొడదాం

## కాంగ్రెస్ పార్టీ ‘సంతకాల ఉద్యమం’

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ప్రజల ఓట్ల రక్షణకు కాంగ్రెస్ పార్టీ సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ తెలిపారు. కడపలోని తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశంలో ఓట్ల దొంగలు పడ్డారని ఆరోపించారు. ఇటీవల లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కర్ణాటక రాష్ట్రంలోని అలందా నియోజకవర్గం, మహారాష్ట్రలోని రాజౌరి అసెంబ్లీ నియోజకవర్గం లలో నిజమైన ఓట్లను ఎలా తొలగించారన్న ఓట్ల దొంగతనం ప్రక్రియను సవివరంగా ప్రదర్శించారని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని భారతీయ జనతా పార్టీ తుడిచిపెట్టిందని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ పూర్తి స్థాయిలో భారతీయ జనతా పార్టీ తో కుమ్మక్కై ఓట్ల దొంగతనానికి శ్రీకారం చుట్టినట్లు రాహుల్ గాంధీ ఆరోపించా రన్నారు. గతంలో ఓట్లను ఎలా దొంగతనం చేశారో రాహుల్ గాంధీ ప్రదర్శించి చూపారన్నారు. రెండవ విడతలో నిజమైన ఓటర్లను ఓ ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా తొలగించే ప్రక్రియను ప్రదర్శించారని తెలిపారు. అందువల్ల ప్రజలు చైతన్యవంతులై కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల ఉద్యమం ద్వారా తమ ఓటును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలు అన్ని ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి పిలుపుమేరకు ప్రతి జిల్లాలో లక్ష ఓట్ల సేకరణకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమించినట్లు వివరించారు. కేంద్ర ఎన్నికల సంఘం భారతీయ జనతా పార్టీ కుమ్మక్కై దేశంలోని ప్రజాస్వామ్యం, లౌకికవాదం ఎన్నికల ప్రక్రియను పూర్తిగా తొలగించడానికి కృషి చేస్తుందన్నారు. పర్యవసానంగా దేశ పౌరులు జాగరుకులై తమ వజ్రాయుధంగా ఉన్న ఓటును కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లేని




పక్షంలో క్రమ క్రమంగా భారతీయ జనతా పార్టీ, కేంద్ర ఎన్నికల సంఘం ఓటు హక్కును పూర్తిగా హరించి వేసి అసలు ఎన్నికలే లేకుండా చేస్తారని హెచ్చరించారు. దేశంలో పెట్రోల్ ధరల పెరుగుదల, నిత్యవసర వస్తువుల ధరలు, జిఎస్టి వడ్డనలు, నియంతృత్వం, మత విద్వేషం , నియంతృత్వం, మైనార్టీ, దళితుల చిత్రవధ, హత్యలు, మహిళలపై అత్యాచారాలు వంటి నియంతృత్వ, ఫాసిస్టు పరిపాలనను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. గత పదకొండేళ్ల కాలంలో ఓట్ల దొంగతనం ద్వారా అధికారం చేపడుతున్న భారతీయ జనతా పార్టీ ప్రజల యోగక్షేమాలు పట్టించుకోకపోగా వారి రక్తాన్ని పన్నుల రూపేనా పీల్చి కార్పొరేట్ బకాసురులకు ధారపోస్తోందన్నారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు కాంగ్రెస్ పార్టీ నడుం బిగించిందని, తద్వారా ఓటు దొంగతనాన్ని అరికట్టి ఎన్నికలు, ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓట్ చోర్ గద్దిచోడ్ అనే కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయన రహమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పిటిసి లతా రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల జడ్పీటీసీగా తాజా ఎన్నికల్లో విజయాన్ని సాధించిన మారెడ్డి లతా రెడ్డి, విజయవాడలోని సీఎం చంద్రబాబు నివాసంలో సీఎం చంద్ర బాబు సతీమణి నారా భువనేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ, “పులివెందుల ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి, ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేయండి. అభివృద్ధి ద్వారా అందరి నమ్మకాన్ని మరింత బలపరచండి. ఈ గెలుపు మీకే కాకుండా పులివెందుల ప్రజలకూ గర్వకారణం అయ్యింది.” అని అభినందనలు తెలిపారు.వాటిలో బాగంగా లిపులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ:“పులివెందుల ప్రజల ఆశీస్సులతోనే ఈ విజయాన్ని సాధించగలిగాను. నారా భువనేశ్వరి అందించిన ప్రోత్సాహం, ఆశీర్వాదాలు నాకు మరింత బాధ్యతను కల్పించాయి. ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. అభివృద్ధి సాధనకై నిరంతరం కృషి చేస్తాను.” అన్నారు.

## చిరుధాన్యాల విలువ జోడింపు, మార్కెటింగ్ బ్రాండింగ్” అనే అంశంపై శిక్షణా

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోనున్న ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో “చిరుధాన్యాల విలువ జోడింపు, మార్కెటింగ్ మరియు బ్రాండింగ్” అనే అంశం మీద రెండు రోజులు అనగా 19 మరియు 20 సెప్టెంబర్ తేదీలలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ పాల్గొన్నారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ చాలా దూరం నుంచి వచ్చిన అల్లూరి సీతారామరాజు మరియు విజయనగరం రైతులకు అభినందనలు తెలియచేసి, రైతులతో మాట్లాడారు. చిరుధాన్యాలు, పండ్లు పండిస్తున్న రైతులు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు హాజరుకావటం వలన పండ్లు మరియు చిరుధాన్యాలు ప్రాసెసింగ్ పద్ధతులు తెలుసుకోవడం ఎంతో ఉపయోగకరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందటానికి అల్లూరి సీతారామరాజు మరియు విజయనగరం జిల్లాల ఎఫ్.పి.ఓ లకు చెందిన 29 మంది రైతులు విచ్చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల, పులివెందుల మరియు ఐ.ఐ.పి.యం, బెంగళూరు, ఫ్రెండ్స్ ఆఫ్ ఉమెన్స్ వరల్డ్ బ్యాంకింగ్ సొసైటీ సంయుక్తంగా పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాలలో భాగంగా కళాశాలలో ఉన్న పండ్లు నుంచి జ్యూస్ బాటిలింగ్ ఆటోమేటిక్ యంత్రాలు, చిరుధాన్యాల శుభ్రపరిచే యంత్రాలు, చిరుధాన్యాల నుండి రవ్వ, పిండి చేసే యంత్రాలును ఉపయోగించి శిక్షణా కార్యక్రమానికి వచ్చిన రైతులు ప్రత్యక్షంగా ఆహార పదార్థాలు తయారు చేసే ప్రక్రియలో పాల్గొన్నారు. అలాగే రకరకాల పండ్లతో కస్టర్డ్ డ్రింక్, జల్ జీరా డ్రింక్, జామ్, జెల్లీ,




రకరకాల చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయు విధాన ప్రక్రియలో కూడా స్వయంగా రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఇంజనీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్ కళాశాలలో ఉన్న లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ లో ఉన్న యంత్రాల పనితీరును వివరిస్తూ సాంకేతిక సమాచారాన్ని రైతులకు అందించారు. ఐ.ఐ.పి.యం. బెంగళూరుకు చెందిన డాక్టర్ నబి రసూల్ చిరుధాన్యాల మార్కెటింగ్ మరియు వాటి బ్రాండింగ్ అనే అంశం మీద రైతులకు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, కళాశాల లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ అధికారి ఇంజనీర్ నజ్మా, ఐ.ఐ.పి.యం. బెంగళూరుకు చెందిన డాక్టర్ నబి రసూల్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ భాషా, పీడి డాక్టర్ రాజశేఖర్, అల్లూరి సీతారామరాజు మరియు విజయనగరం జిల్లాల ఫ్రెండ్స్ ఆఫ్ ఉమెన్స్ వరల్డ్ బ్యాంకింగ్ సొసైటీ సభ్యులు, ఎఫ్.పి.ఓ లకు చెందిన 29 మంది రైతులు, కళాశాల రెండవ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు దసరా వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మన సంస్కృతి సంప్రదయాల్ని కాపాడుకోవడం మన బాధ్యత..ఏ జి ఎమ్ కిరణ్ కుమార్ రెడ్డి స్థానిక నారాయణ పాఠశాల నందు ముందస్తు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏ జి ఎమ్ కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని ముందుగా అమ్మవారికి పులా మాల వేసి కొబ్బరికాయ కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ఈ దసరా పండుగ యొక్క విశిష్టత గురించి వివరించి ఒక్కొక్క రోజు అమ్మవారు మనకు తొమ్మిది రూపాల్లో దర్శనము ఇస్తుందని వివరించారు ప్రతి ఒక్కరి మీద ఆ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆకాంక్షించారు, అనంతరం విద్యార్థులు అమ్మవారి తొమ్మిది రూపాల వేషధారణ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరిత రెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ మనకు ఎంతో ప్రాముఖ్యత ఉన్న పండుగ అని అందరూ భక్తి శ్రద్ధలతో చేసుకోవాలని అప్పుడే ఆ అమ్మవారి కటాక్షం మనకు లభిస్తుంది అని వివరించారు , ఈ కార్యక్రమంలో ఇ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ అంజనా దేవి , ఇ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ శ్రావణి ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు దసరా వేడుకలు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** స్థానిక అక్కాయపల్లె సాయిబాబా పాఠశాల యందు ఈ రోజు ఘనంగా ముందస్తు దసరా వేడుకలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో సాయిబాబా విద్యా సంస్థల సి.ఇ.వో మరియు 46వ డివిజన్ కార్పోరేటర్ “యం.వి. శ్రీదేవి గారు” ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చెడుమీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను విజయదశమి అని పిలుస్తారని తెలిపారు. మనిషి తన లోని స్వార్థ, అన్యాయ, అహంకార మొదలగు దుర్గుణాలను తొలగించుకొనుటకు ఉత్తమమైన మార్గం ఎన్నుకొనుటకు దుర్గా మాతను పూజిస్తారు. ఈ రోజు ముఖ్యంగా రాముడు, రావణునిపై గెలిచిన సంధర్భమే కాక, పాండవులు వనవాసం వెళుతూ జమ్మిచెట్టు మీద ఉంచిన ఆయుధాలను తిరిగి తీసుకున్న రోజుగా భావిస్తారు. విద్యార్థులందరూ కూడా సత్ప్రవర్తన కలిగి ఉండి, పెద్దల యెడల భక్తి,గౌరవము మున్నగు మంచి లక్షణాలతో అభివృద్ధి చెంది, ఈ దేశ భవిష్యత్తుకుమంచి పునాదులు వేయాలని కోరారు. అలాగే ప్రజలకు, తల్లి




దండ్రులకు, విద్యార్థులకు ముందస్తు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. సత్ప్రవర్తనతో విద్యార్థులందరూ కూడా ముందుకుపోవాలని సంకల్ప దీక్షతో విజయాలు సాధించాలని కోరినారు.ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.చివరిగా విద్యార్థులు విజయదశమి వేడుకలను పరస్కరించుకొని చేసి సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకొన్నాయి.

## వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామి వారికి పంచామృ తాభిషేకం, సహస్రనామా ర్చన, అష్టోత్తర శతనామావళి, ఆకు పూజ, దళిత పూజ కైకర్యాల అనంతరం ఆంజ నేయ స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పండితులు మాట్లాడుతూ, సింహాద్రిపురం గ్రామంలో ఎంతో పురాతనమైన ఈ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతి శనివారం మంగళవారం విశేష పూజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకోవడం జరుగు తోందని అందులో భాగంగా శనివారం రోజుల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు శ్రీనివాసచార్య భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పోలీసులు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం ప్రారంభించారు. దీనిలో భాగంగా నెలలో ప్రతి మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు, కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు సర్కిల్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ ఆవరణంలో స్వచ్ఛత కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొని, వారి స్టేషన్లు, సర్కిల్ కార్యా లయాలు శుభ్రం చేయడంతో పాటు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మరియు ఇతర అంటువ్యాధుల బారిన పడకుండా వర్షపు నీటి డ్రైనేజీ కాలువలను శుభ్రపరచడం, మొక్కలను నాటి, చుట్టుపక్కల పరిసరా లలో వుండే చెత్తా చెదారం,పిచ్చి మొక్కలను, పచ్చికను తొలగించి పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ ఆర్రిఫుల్లా అన్నార్న్న ఈ మేరకు తొండూరు మండలంలో స్థానిక కేంద్రంలో శనివారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో కలిసి ఆయన పిచ్చి మొక్కలు,తొలగించార్న్న ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరు కార్యాలతో పాటు ఇంటి ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలన్నార్న్న కార్యక్రమంలో డాక్టర్ రేష్మాసి హెచ్ఓ,విజయమ్మ,ఎల్.టి,కుమారి,ఎం,పి,హెచ్,ఎస్,శశికళ,సి హెచ్ఓ లు,ఏఎన్ఎంలు,ఆశలు హజరయ్యారు.

## గురజాడ అప్పారావు అడుగుజాడల్లో నడవాలి

### కేజీబీవీ ప్రత్యేక అధికారి మల్లేశ్వరి

### - జె వి వి ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గురజాడ అప్పారావు 163 జయంతి సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దువ్వూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా జెవివి ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య మాట్లాడుతూ సమాజంలో గురజాడ అప్పారావు సేవలు చిరస్మరణీయం ఆయన సమాజానికి చేసినటువంటి ఎన్నో కార్యక్రమాలు సమాజాన్ని మేల్కొల్పడానికి తోడ్పడ్డాయని , దేశమంటే మట్టి కాదు, దేశమంటే మనుషులోయ్ , అని చెప్పిన గొప్ప వ్యక్తిని, తెలుగు భాష అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని తెలియజేశారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి మల్లేశ్వరి మాట్లాడుతూ గురజాడ స్త్రీల అభ్యున్నతి కోసం అనాటి కాలంలో ఉన్నటువంటి ఆసమానతలు తొలగించడానికి ఎంతో కృషి చేశారని, మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని పాటుపడిన వారిలోగురజాడ ఒకరిని, ప్రతి ఒక్కరూ దేశభక్తి పెంపొందించుకోవాలని ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకోవడం నిజమైన దేశభక్తిని తెలియజేశారు సోషల్ మీడియా కన్వీనర్ గురులాల్ , సమతా కన్వీనర్ , కీర్తన, స్రవంతి,నాగలక్ష్మి, కేజీబీవీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

## జిల్లా ఎస్పీ విశ్వనాథ్

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నపుడే ఆరోగ్యంగా జీవించవచ్చని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం జిల్లా పోలీస్ స్టేడియం ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ మొక్కను నాటారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర లో భాగంగా పర్యావరణ పరిరక్షణ కు తమ వంతు కృషి చేస్తామని పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ చెట్లు భూమిపై కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు ఎంతగానో ఉపయోగపడ తాయని పేర్కొన్నారు. చెట్లు అనేక రకాల జంతువులు, పక్షులకు ఆవాసాలను అందించి జీవ వైవిధ్యాన్ని కాపాడతాయన్నారు. అలాగే స్వచ్ఛత అనేది ప్రతి పౌరుడి విధి అని, దాని ద్వారా మనం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో తోడ్పడాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంలో మనస్సు ప్రశాంతంగా ఉంది, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, మరింత సమర్థవంతంగా విధులు నిర్వర్తించవచ్చని తెలిపారు. నేడు మనం తీసుకునే చర్యలు భావి



తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని గుర్తించి, పరిశుభ్రతపై మనం చూపే శ్రద్ధ వారికి మంచి జీవన వాతావరణాన్ని అందించడంలో కీలకమవుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఆర్.ఐ లు ఎ.శివరాముడు, శ్రీశైల రెడ్డి, టైటస్, సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ లు, ఏ.ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పోటీలల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన చిన్నగులువలూరు విద్యార్థులు



**చాపాడు మేజర్‌న్యూస్ :** చిన్నగురువలూరు జిల్లాపరిషత్ హైస్కూల్ నుండి 22మంది విద్యార్థులు క్రీడా పోటీలల్లో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పిజికల్ డైరెక్టర్ వినోనియారాణి తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్విమ్మింగ్, సైక్లింగ్, ఫెన్సింగ్, షూటింగ్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడల నందు జిల్లా స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి 22 మంది విద్యార్థులు చాపాడు మండలం నుండి రాష్ట్ర స్థాయికి ఎంపిక అవ్వడం చాలా సంతోషంగా ఉందని పిడి వినోనియారాణి తెలిపారు.ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.పి.డి వినొనియారాణి గతంలో 2023-2025 సంవత్సరంలో మైదుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పని చేసీ 2 సార్లు స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డు అందుకున్నారు. పిడి వినోనియా రాణి మాపిల్లల పట్ల తీసుకున్న శ్రద్ధానే మా పిల్లలను జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి తెచ్చారని ఆమెకు పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర పై విద్యార్థుల అవగాహనా ర్యాలీ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని శివాలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మస్తాన్ బాబు, జానా విజయ్ భాస్కర్ లు విద్యార్థులకు సూచించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శివాలపల్లి హరి జనవాడలో ఉపాధ్యాయులు జానా భాస్కర్,మస్తాన్ బాబు లు విద్యార్థులతో కలసి వీధులలో గ్రామస్థులకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు నీటిని పొదుపుగా వినియోగించి పరిసరాల పరిశుభ్రత పాటించి ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని ప్రజలకు సూచించారు.చెట్ల పెంపకం పై అవగాహన కల్పించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని సీజనల్ వ్యాధులు కూడా రావన్నారు.చిత్తు కాగి తాలను ఎక్కడపడితే అక్కడ పడేయకూడదని పరిశుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది బాలాజీ,రాజేష్, హరిత,ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రశేఖర్, అంగన్వాడి టీచర్ కళావతి,ఆశా కార్యకర్త లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## స్వచ్ఛ పులివెందుల మనందరి బాధ్యత మునిసిపల్ కమీషనర్ రాముడు

### పర్యావరణ సమతుల్యత కోసం ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి మునిసిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్

### పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాషా

**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ పులివెందుల మనందరి బాధ్యత అని పులివెందుల మునిసిపల్ కమీషనర్ రాముడు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పులివెందుల పట్టణం లో ఆకు పచ్చ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా డ్వామా కార్యాలయం ప్రాంగణం లో దాదాపు 600 మొక్కలు నాటే కార్యక్రమం మునిసిపల్ కమీషనర్ రాముడు, మునిసిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్, రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాషా, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు మొక్కలు నాటి, నీరు పోసి ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ పులివెందుల ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మునిసిపల్ పరిధిలోని రింగ్ రోడ్లు శుభ్రం చేశారు. అలాగే రోడ్ లకు ఇరువైపులా ఉన్న చెత్త చెదారాలు, పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ పులివెందుల కోసం పరిసరాలను శుభ్రం చేసుకోవడానికి ప్రతి ఒక్కరు బాధ్యత గా ఉంటూ స్వచ్ఛ పులివెందుల కోసం పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్



హాఫిజ్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత, పర్యావరణ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ పరిసరాల పరుశుభ్రత తోనే ప్రతి కుటుంబం ఆరోగ్యం గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ మెంబెర్ చంద్రమౌళి,కౌన్సిలర్ లు ఖాదర్, రాజశేఖర్ రెడ్డి డ్వామా సిబ్బంది, మునిసిపల్ డి ఈ లు, శానిటరీ ఇన్ స్పెక్టర్ లు సిబ్బంది, సీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలకు గురువులు" వెలుగు దివిటీలు"

## వై.వి.యు.వి.సి. ఆచార్య అల్లం శ్రీనివాసరావు

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల సన్మాన కార్యక్రమంలో వై వి యు వి సి ఆచార్య అల్లం శ్రీనివాసరావు సభను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలకు వెలుగు దివ్వెలై సమాజాన్ని ప్రకాశవంతంగా నిలిపే గురువుల బాధ్యత చైతన్య వంత మైనదని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు స్పష్టం చేశారు. యోగివేమన యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(యూటా) ఆధ్వర్యంలో ఈ ఏడాది రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కెమిస్ట్రీ ప్రొఫెసర్ కె.ఎస్వీ .కృష్ణారావు, బయో టెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్ ప్రొఫెసర్ కె. రియాజున్నిసా లకు సన్మాన కార్యక్రమం వై.వి.యూ.. సైన్స్ బ్లాక్ లోని సెమినార్ హాల్లో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థులను విజయపథంలో తీసుకు వెళ్లడమే నిత్య కర్తవ్యం గా గురువులు భావించాలన్నారు. న్యాక్ గుర్తింపు, ఇటీవలే ఎన్ ఐ ఆర్ ఏళ్ల ఉత్తమ ర్యాంకు లభించడం, ప్రాజెక్టు అందుకోవడం, ఇలా విశ్వవిద్యాలయం అవార్డులకు వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రొఫెసర్లుగా పాఠాలు చెప్పడమే కాకుండా విద్యార్థులు నైతిక విలువలు, మానవతా తత్వం ఆచరించేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. విజయాలనేవి అంత సులువుగా ఎవరికి దక్కవని దాని వెనుక ఎంతో శ్రమ ఉంటుందనడానికి ఆచార్య కృష్ణారావు, ప్రొఫెసర్ రియాజున్నీసా నిదర్శనం అన్నారు. వీరిద్దరికి అవార్డు రావడం వైవీయుకు దక్కిన గౌరవం అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ పరిపాలనాపరంగా గురువుల పక్షాన ఉంటామని అసోసియేట్ ప్రొఫెసర్ల పదోన్నతి ప్రక్రియ కూడా త్వరలో పూర్తి



అవుతుందన్నారు. మరో విశిష్టా తిథి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర మూర్తిమత్వంతో అన్ని కోణాల్లో గురువుల రాణించాలని ఆకాంక్షించారు. ఓపిక, సహనం భూషణాలుగా వర్ణించారు. సభకు అధ్యక్షత వహించిన ఆచార్య ఎం.ఎం వినోదిని కార్యక్రమాన్ని సమన్వయం చేసి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ టీచర్లకు మెరుగైన సేవలు అందించేందుకు యూటా పని చేస్తుందన్నారు. యూటా అధ్యక్షులు ప్రొఫెసర్ ఏ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ గురువుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కెమిస్ట్రీ ప్రొఫెసర్ కెఎస్వీ కృష్ణారావు, బయో టెక్నాలజీ ప్రొఫెసర్ రియాజున్నిసా ను ఘనంగా సత్కరించారు. యూటా ప్రతినిధి ప్రొఫెసర్ జి. పార్వతి ముగింపు వచనాలు పలికారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దకాంపల్లె గ్రామంలో వర్షాల ప్రభావం స్పందించిన యం. పి. డి. ఓ



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చింతకొమ్మ దిన్నె మండలంలోని పెద్దకాంపల్లె గ్రామం తీవ్రంగా ప్రభావితమైంది. వీధుల్లో నీరు నిలిచిపోవడంతో అది ఇళ్లలోకి ప్రవేశించి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డ్రైనేజీ సదుపాయం లేకపోవడం వల్ల రోడ్లు జలమయం అయ్యాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు మండల అభివృద్ధి అధికారి కి ఈ విషయాన్ని తెలియజేశారు. వెంటనే స్పందించిన యం. పి. డి. ఓ. మరియు గ్రామ సెక్రటరీ నారా యణ రెడ్డి స్వయంగా గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వీధులలో నిలిచిన నీరు బయటకు వెళ్లేలా తాత్కాలికంగా తగిన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా యం. పి. డి. ఓ. మాట్లాడుతూ, గ్రామంలో శాశ్వత పరిష్కారంగా త్వరలోనే డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే తగిన ఎస్టిమేట్‌ను వెంటనే తయారుచేయాలని సచివాలయ ఇంజనీర్లకు ఆదేశాలు జారీ చేశారు.గ్రామ ప్రజలు అధికారుల స్పందన పట్ల కృతజ్ఞతలు తెలిపారు మరియు త్వరగా డ్రైనేజీ ఏర్పాటవడం పై ఆశాభావం వ్యక్తం చేశారు.

# త్వరితగతిన చెన్నకేశవ స్వామి గదుల సముదాయ నిర్మాణం




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం, వెల్లటూరు గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న గదుల సముదాయము ను త్వరితగతిన నిర్మించేందుకు ఆలయ నిర్వాహకులు తమ వంతు కృషిగా పాటు పడుతున్నారు... ప్రస్తుత గదుల సముదాయము నకు స్లాబ్ వేయ వలసిన అవసరం, సమయం ఆసన్నమవుతున్నదని , కావున భక్తాదులు తమ వంతు సహాయం చేయగలరని పత్రికా ముఖంగా విన్న వించుకొనుచున్నారు. కావున చెన్నకేశవ స్వామి వారి భక్తులు, మరియు ఆయన కరుణాకటాక్షాలు పొంది ఉన్నత స్థితిలో ఉన్న పలువురు ఈ విశేష కార్య క్రమానికి తమ సహాయ, సహకారాల తోడ్పాటు అందించాలని విన్న వించుకుంటున్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దసరా బ్రహ్మోత్సవములు చూతము రారండి




**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామ పరిధిలో ఆశ్వీజ మాసం శుద్ధ పక్ష పాడ్యమి నుండి ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షమి వరకు జరుగు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దసరా బ్రహ్మోత్సవం వేడుకలకు గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో హాజరై దేవదేవుని కరుణాకటాక్షములు పొం దాలని పిలుపునిచ్చారు. దసరా బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతినిత్యం మహాగణపతి స్వామి వారి మూలవిరాట్ కు పంచామృతాభిషేకం మరియు నూతన వస్త్రాలంకరణ అష్టోత్తర మంత్రపుష్ప నిరాజనములు గణపతి హోమం తదితర నిత్య కార్యక్రమంలో పాటు బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు దేవదేవుడు వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనం ఇచ్చునని అదేవిధంగా దసరా రోజు స్వామివారి కల్యాణోత్సవములు, అన్నదాన కార్యక్రమములు మరియు గ్రామోత్సవములు అత్యంత వైభవంగా నిర్వ హించనున్నారని కావున పరిసర ప్రాంత ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందవలెనని ఆలయ కమిటీ పిలుపునిచ్చారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర- సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాలలో భాగంగా "గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ " అనే అంశం మీద కార్యక్రమం 20 సెప్టెంబర్ శని వారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాల తరపున నిర్వహి స్తున్నా మని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలం టీర్లు కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని, రెండు పనస మొక్కలు, అలంకార మొక్కలు కళాశాల పరిసరాలలో నాటారు. ఈ కార్య క్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ, ఇంజినీర్ నజ్మా, అధ్యాపకుడు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రదీప్, పి.డి డాక్టర్ రాజ శేఖర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

## ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు




**చెన్నూరు మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాంమని ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు,డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు అన్నారు.మూడవ శనివారం సందర్భంగా చెన్నూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్రలో భాగంగా పచ్చదనం ఆంధ్రప్రదేశ్ భాగంగా అధికారులు,ప్రజా ప్రతినిధులు లతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వరకు అధికారులు,ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులతో కలిసి పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వచ్ఛమైన,ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ శైలజ,ఏపియం వెంకటేశ్వర్లు,సర్పంచ్ వెంకట సుబ్బయ్య,కన్వీనర్ కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి,నేతలు షబ్బీర్ హుస్సేన్,మంజూర్ అహ్మద్ పంచాయతీ కార్యదర్శులు రామ సుబ్బారెడ్డి, శివ శంకర్,సచివాలయ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ విభాగంలో లయోలా కాలేజ్ ప్రొఫెసర్‌కి రెండవ బహుమతి

## బెంగుళూరులో రేన్పర్ 11వ అంతర్జాతీయ సదస్సు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** బెంగళూరులోని రేవా యూనివర్సిటీలో సెప్టెంబర్ 17 నుండి 19 వరకు నిర్వహించిన రేన్పర్ 11వ అంతర్జాతీయ సదస్సు సైన్స్ విభాగంలో పులివెందుల లయోలా కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ ఉదయ్ కిరణ్ రెండవ బహుమతిని అందుకున్నారు. రీజనల్ నెట్వర్క్ ఆన్ పావర్టీ ఎరాడికేషన్ మరియు యూనివర్సిటీ మలేషియా కెలాంటన్ సెక్రటేరియట్ గా నిర్వహించిన సదస్సులో ఆసియా ఖండానికి చెందిన 9 దేశాల నుండి శాస్త్రవేత్తలు పాల్గొనగా, దాదాపు 200 పరిశోధనా పత్రాల ప్రదర్శన కొనసాగగా లైఫ్ సైన్స్ విభాగం అధ్యాపక వర్గం కేటగిరీలో రెండవ బహుమతిని లయోలా డిగ్రీ కాలేజ్, పులివెందుల, వైఎస్సార్ జిల్లా, జూలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. వి. ఉదయ్ కిరణ్ అందుకున్నారు.ఈ అవార్డును ప్రొ. డాటో డా. ఇబ్రహీం చె ఒమర్ (మలేషియా యూనివర్సిటీ కెలాంటన్ మాజీ వైస్ ఛాన్సలర్) మరియు ప్రొ. అలోయ్షియస్ మా. ఎ. మారనన్ ( షాన్ బేడ యూనివర్సిటీ ఫిలిప్పీన్స్) అందజేశారు.డా. వి. ఉదయ్ కిరణ్ ప్రతిష్టాత్మక విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జోజి




రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ వన చిన్నప్ప ,సహచర అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ దేశాల శాస్త్రవేత్తలు రేవా యూనివర్సిటీ మేనేజ్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య జిల్లా.. అందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో.. భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాను కాలుష్య రహిత ఆరోగ్య జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శనివారం కడప కలెక్టరేట్ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ "స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. అధికారులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 3వ శనివారం చేపడుతున్న స్వచ్ఛ దివస్ కార్యక్రమంతో స్వచ్ఛత వైపు అడుగులు వేయాలన్నారు. హరిత కడప సాధన కోసం జిల్లాలోని కడప నగరంతో పాటు అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల్లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలన్నారు. ప్రతి పౌరుడు మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మన జిల్లాను ఆరోగ్య జిల్లాగా, కాలుష్య రహిత జిల్లాగా తీర్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని అన్ని బ్లాకుల వద్ద ఆయా శాఖల అధికారులు, సిబ్బంది స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా.. పిచ్చి మొక్కలను, చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీలు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

### - మున్సిపల్ కమిషనర్ శేష ఫణి




**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటి వాటిని సంరక్షించేలా కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ శేష ఫణి అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పచ్చదనాన్ని పెంపొందించడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు. చెట్లే మనకు ప్రాణాధారం అని ప్రతి ఒక్కరూ ఒక ఒక చెట్టును నాటి దారిని సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వం, మున్సిపాలిటీ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.మొక్కల పెంపకం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి చెట్ల పెంపకం ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి ఉపాధ్యాయులు తుపాకుల చంద్రఓబుల రెడ్డి సచివాలయ శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది, ఆర్పీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలకు బలమైన పౌష్టికాహారం అందించాలి

### ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పిల్లలకు బలమైన పోషకాహారం అందాల తల్లులు శ్రద్ధ తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల అన్నారు. శనివారం మండల పరిధిలోని టి సుంకేసుల గ్రామంలో 8వ రాష్ట్రీయ పోషణ మాస ఉత్సవాలను అంగన్వాడి కేంద్రంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆకు కూరలను గర్భవతులు బాలింతలు తప్పకుండా వాడాలని సూచించారు. బడికి వెళ్లే పిల్లలకు చిరుధాన్యాలతో దోశలు చపాతీలు అటుకులు, ఉప్మా వంటివి చేసి పెట్టాలనీ తెలిపారు. ఈనెల 17 నుండి అక్టోబర్ 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాస ఉత్సవాల జరుగుతున్నట్లు తెలిపారు. గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారం ప్రాముఖ్యతను తెలియ జేశారు. అంగ న్వాడి కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారం అందరూ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి కార్యకర్త బాలమ్మ ,హెల్పర్ జగదీశ్వరి, బాలింతలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## శ్రీచైతన్యలో ముందస్తు దసరా వేడుకలు

### - విధ్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణ



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలు నిర్వహించారు. శనివారం పాఠశాల ఆవరణ ప్రాంతాన్ని పూలు, మామిడి తోరణాలు, రంగు రంగుల రంగోలిలతో అలంకరించారు. అలాగే విధ్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. ధర్మం చెడుపై గెలుస్తుంది అనే స్ఫూర్తిదాయక సందేశం ప్రతిబింబించింది. పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ దసరా పండుగకు సంబంధించి ఆధ్యాత్మిక, సాంప్రదాయ విలువలను విధ్యార్థులకు అవగాహన కల్పించారు. చదువులోనే కాకుండా మంచి మనుషులుగా సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విధ్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయవంతమైన స్వచ్ఛనారి స్వశక్తి పరివార్



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ నారి స్వశక్తి పరివార్ అభియాన్ అనే కార్యక్రమం శనివారం నిర్వ హించగా విజయవంతమైంది.ఇందులో 242 మంది వివిధ రకాల జబ్బులు గల స్త్రీలు పిల్లలు చికిత్సలు పొందడమైనది.ఈ కార్యక్రమాన్ని మండల టిడిపి అధ్యక్షులు సుబ్బారెడ్డి,సొసైటీ అధ్యక్షులు సాంబశివారెడ్డి , పూజ శివయ్య యాదవ్ ,వారి బృందము మరియు డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ మల్లేష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం డాక్టర్ శశి భూషణ్ రెడ్డి జిల్లా పర్యవేక్షణ అధికారి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇందులో డాక్టర్ సంపత్ కుమార్,డాక్టర్ ఓబులేష్,స్పెషలిస్ట్ డాక్టర్లు సుధా గైనకాలజిస్ట్,డాక్టర్ రాజేష్ జనరల్ ఫిజీషియన్,డాక్టర్ పవన్ చిన్నపిల్లల వైద్య నిపుణులు,డాక్టర్ కళాధర్ పంటి వైద్యులు,అనస్థీషియా డాక్టర్ గాయత్రి, డాక్టర్ మహాలక్ష్మి,కంటి వైద్యులు కృష్ణదేవరాయలు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ ఎస్.పుష్పరాజ్,మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వర్లు, పలుగురాళ్లపల్లె ఎం.పి.హెచ్ సి.ఓ.ఎం. వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడమైనది.

## దసరా ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఆర్యవైశ్య కమిటీ



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరులో ఈ నెల 22నుండి అత్యంత వైభవంగా జరగనున్న దసరా ఉత్సవాలకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ను హైదరాబాద్ లోని ఆయన ఆఫీస్ లో కలిసి ఆహ్వానిస్తున్న మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బల్లాని చెన్నకేశవ ప్రసాద్, ఉపాధ్యక్షులు దొంతు వెంకట సుబ్బయ్య, జాయింట్ సెక్రటరీ వంకదార రవి ప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ యెలిశెట్టి ప్రసాద్.

## మొట్టమొదటిసారిగా వరుణ్ హైస్కూల్లో ఐఐటి పరీక్షలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠంలో మొట్ట మొదటి సారిగా ఇవి రమణారెడ్డి సారథ్యంలో వరుణ్ స్కూల్ నందు టార్గెట్ ఫౌండేషన్ వారిచే హైదరాబాద్ కేకేఆర్ విద్యాసంస్థల నందు పనిచేసిన పొంగూరు రామయ్య ఆధ్వర్యంలో శనివారం ఐఐటి పరీక్ష నిర్వహించడం జరిగింది . అలాగే అతి త్వరలోనే బ్రహ్మంగారిమఠంలో ఐఐటి ఇనిస్టిట్యూట్ కూడా ప్రారంభం అవుతుందని వారు తెలిపారు.

## శ్రీ నారాయణ స్కూల్‌లో ముందస్తు దసరా వేడుకలు

**అమ్మవారి వేషధారణలో విద్యార్థినులు కర్రసాము ప్రదర్శనతో అబ్బాయిలు**
**సంస్కృతి పట్ల అవగాహన పెంచడం మా లక్ష్యం**
**- కరస్పాండెంట్ అనంతరెడ్డి**




**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది, విద్యార్థినులు అమ్మవారి వేషధారణలో దైవీ స్వరూపంగా మెరిసిపోతూ తమ నటనతో అందరినీ ఆకట్టుకున్నారు, అబ్బాయిలు కర్రసాము ప్రదర్శన చేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల్ని ఉత్తేజ పరిచారు, ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కుంచం అనంతరెడ్డి మాట్లాడుతూ పిల్లలకు కేవలం వినోదం కోసం కాకుండా, మన సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన పెంచడం, వాటిపట్ల గౌరవ భావం కలిగించడం మా ప్రధాన ఉద్దేశం ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వారిలో భారతీయత పట్ల బాధ్యతార్థమైన ఆలోచనలు కలుగుతాయి అని అన్నారు, ముందస్తుగా మా పాఠశాలలో దసరా ఉత్సవాలు జరపడం విద్యార్థులకు దసరా గురించి వివరించడం జరిగిందని అందరికీ ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు నరసింహ స్వామిముగిసిన భాద్రపద మాసం పూజా కార్యక్రమాలు..!



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గం పరిధిలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామికి భాద్ర పద మాస చివరి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజాభిషేకాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి తెలిపారు. మాసశివరాత్రి,మాలయాల పక్షం కావున స్వామి, అమ్మ వారు నిజపాద దర్శనమిచ్చారు ఇలా నిజపాద దర్శనం చేసుకోవటం వలన పూర్వజన్మ పాప కర్మ దోషాలు,పితృశాప దోషాలు కూడా తొలగి పోతాయి అని ప్రగాఢ నమ్మకం అని వేద పండితులు తెలిపారు,ఆలయ పూజారి పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో స్వామి పూజ కార్యక్రమం జరిగింది,ప్రత్యేక అలంకరణలో ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని భక్తులు కన్నుల పండుగ దర్శించుకున్నారు,అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ 25/09/2025వ తేదీన స్వాతి నక్షత్రం స్వామి వారి జన్మ నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజ భిషేకాలతో పాటు కంకణతాంబూలాలను అందిస్తామన్నారు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్ 10 బైకులు స్వాధీనం



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్ రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగను అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 10లక్షల విలువ చేసే 10బైకులను స్వాధీనం చేసుకున్నట్లు శనివారం మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు.డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాల మేరకు బద్వేల్ పట్టణం, యన్జిఓ కాలనీ,6వ వార్డుకు చెందిన బ్రాహ్మదేవి రోశయ్య కుమారుడు రాజేష్ (41)ను బ్రహ్మంగారిమఠం ఎస్సై శివప్రసాద్ గారికి రాబడిన సమాచారం మేరకు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ సూచనల మేరకు శనివారం ఉదయం10 గంటలకు బ్రహ్మంగారిమఠం మండలం బద్వేల్ రోడ్డులోని పోలేరమ్మ గుడి సమీపంలో బ్రహ్మంగారిమఠం ఎస్ఐ శివ ప్రసాద్ మరియు సిబ్బంది అంతర్ రాష్ట్ర మోటార్ సైకిళ్ల దొంగను అరెస్ట్ చేసి 10 లక్షల విలువ చేసే పది బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు కాబడిన ముద్దాయిని బద్వేల్ కోర్టు నందు హాజరు పరుస్తామని డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కేసును చేదించడంలో ముఖ్యపాత్ర పోషించిన కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, హుస్సేనయ్య, బ్రహ్మేంద్రలను డిఎస్పి చేతుల మీదుగా నగదు బహుమతి ఇచ్చి అభినందించారు.

## దొంగతనం కేసులో నిందితులు అరెస్ట్

### బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం
### వేంపల్లె సీఐ టి.నరసింహులు

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రెండు రోజుల క్రితం జరిగిన దొంగతనం కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు వేంపల్లె సీఐ టి.నరసింహులు వివరాలు వెల్లడించారు. పోలీసుల వివరాల మేరకు ఈనెల 18న పట్టణ పరిధిలోని పిల్లస్వామిగుట్ట ప్రాంతం జగనన్న కాలనీలో తాళాలు పగలగొట్టి ఇంట్లో అక్రమంగా ప్రవేశించి బీరువా పగలగొట్టి 66 గ్రాముల బంగారు ఆభరణాలు, 118 గ్రాముల వెండి వస్తువులు చోరి చేసిన ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో స్థానిక హనుమాన్ సర్కిల్ వద్ద సిఐ టి.నరసింహులు, ఎస్సై తిరుపాల్, సిబ్బంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే చోరికి గురైన బంగారు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. చోరి చేసిన వ్యక్తులు అదేప్రాంతానికి చెందిన ఖాదర్ వలి(22), ఇద్దరు మైనర్లు ఉన్నారు.

# వర్షపు నీటితో ఇక్కట్లు

### కూలిన పాత మిద్దె – ఇళ్లలోకి నీరు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా స్థానిక పట్టణంలోని అనేక ప్రాంతాలలో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. కడప రోడ్డు లోని మహేశ్వర్ నగర్ లో ఓ పాత మిద్దె కూలిపోగా అందులో ఎవరు లేకపోవడంతో భారీ నష్టం తప్పింది. వినాయక నగర్ ఒక ఇంటిలోకి చేరిన నీటితో జయమ్మ అనే మహిళ నాన్న అగసాట్లు పడుతోంది. నీటి ఊటల కారణంగా ఎంత తోడిన నీరు వస్తూనే ఉంది. దీంతో ఇళ్లలో ఉండలేక ఎక్కడికి పోలేక చాలామంది ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రకాష్ నగర్ కాలనీలో కొన్ని వీధులు, సిపిఐ పార్టీ కార్యాలయం ఉన్న వీధిలు జలమయం అయ్యాయి. నడిచేందుకు కూడా వీలు లేని పరిస్థితి నెలకొంది. దీంతో కాలనీవాసులు నానా ఇబ్బందులు పడ్డారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. శుక్రవారం రాత్రి కొలిచిన భారీ వర్షానికి శనివారం ఉదయం కోడూరు వంక ప్రవాహ దాటికి వాహనాల రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది.

## సోమవారం నుండి ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో దసరా ఉత్సవాలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సోమవారం నుండి ప్రొద్దుటూరు అమ్మవారిశాలలో దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సభ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బుశెట్టి రామ్మోహన్ రావు, మురికి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక పట్టణంలోని మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ నుంచి అక్టోబరు 3 వ తేదీ వరకు అమ్మవారిశాలలో దసరా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా తొలి రోజు సోమవారం 102 మంది ఆర్యవైశ్య సుహాసినులచే అమ్మవారిశాల నుండి కలశాలతో బయలుదేరి శివాలయంలో నవగంగ తీర్థములు, తెల్లాకుల శివయ్య గారి నగరేశ్వర స్వామి ఆలయం నుండి శ్రీ వాసవీ పురాణం తీసుకుని వస్తామని, ఈ క్రమంలో హర్యానా వారి భంభం భోలే అరోరా ప్రోగ్రామ్, భోపాల్ శివశక్తి డ్రమ్స్, కోదండ రామ కోలాట బృందం కళాకారులచే కోలాటం నిర్వహిస్తున్నామని వివరించారు. అదేవిధంగా 29వ తేదీ సోమవారం బిందెసేవ సందర్భంగా చిక్ మంగలూరు వారి ప్రోగ్రామ్, అక్టోబర్ 2 విజయదశమి పర్వదినం సందర్భంగా శమీ దర్శనానికి వాసవాంబ వెళ్లే సమయంలో పాలకొల్లు బ్యాండ్, కేరళా బ్యాండ్, కోదండ రామ కోలాట బృందం కళాకారులచే కోలాటం, రాత్రి డూప్స్, వేషధారులు, పాలకొల్లు బ్యాండ్, కేరళా బ్యాండ్, కాంతార ప్రోగ్రామ్, క్రాకర్స్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అక్టోబర్ 3 వ తేదీ వసంతోత్సవం సందర్భంగా తప్పెట్లతో అమ్మవారి గ్రామోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమంలో విధిగా పాల్గొని వాసవీ మాత కృపకు పాత్రులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్ర బాబు, కోశాధికారి జాలాది పరమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సెలవు దినాలలో తరగతులు నిర్వహించరాదు

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : వై.ఎస్.ఆర్ కడప జిల్లాలోని, అన్ని గవర్నమెంట్, మునిసిపల్, జిల్లాప రిషద్, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల యాజమా న్యాలు, ప్రధానోపా ధ్యాయులకు కరెస్పాండెంట్ లకు తెలియచేయడ మేమనగా దసర సెలవులు అనగా 22.09.2025 నుండి 02.10.2025 వరకు పిల్లలకి ఎటువంటి ప్రైవేటు క్లాసులు గాని మరియు ఎలాంటి తరగతులు గాని నిర్వహించకూడదు. ఉత్తర్వులు ఉల్లంగించ్చిన అట్టి యాజ మాన్యా లపై తగు చర్యలు తీసుకోనబడు నని జిల్లా విద్యాశాఖాధికారి, షం షుద్దీన్ తెలిపారు.

## ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు కరాటే శిక్షణ - డీఎస్పీ పూతి భావన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఓర్పు, నేర్పు, ఆలోచన, ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు కరాటే శిక్షణ దోహదపడుతుందని డీఎస్పీ పూతి భావన అన్నారు. శనివారం రాష్ట్ర డి.జి.పి సూచనలు, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు సబ్ డివిజన్ శక్తి టీమ్ బృందం ఆధ్వర్యంలో పట్టణంలోని వై.వి సుబ్బమ్మ పురపాలక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు నాలుగు రోజుల పాటు నిర్వహించిన ఆత్మ రక్షణ శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపద కాలంలో ఆత్మ రక్షణ ప్రతి ఒక్కరికి అవసరమని, తమకు తాము ధైర్యంగా ఉంటూనే ఆగంతకుల బారి నుండి సురక్షితంగా తప్పించుకోవడం ముఖ్యమైన అంశమని తెలిపారు. సురక్షితంగా తప్పించుకునేందుకు వారిలో ఓర్పు, నేర్పు, ఆలోచన, ఆత్మస్థైర్యం అవసరమని, అవన్నీ వై.వి సుబ్బమ్మ పురపాలక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులలో ఉందని గుర్తించి సబ్ డివిజన్ పరిధిలో మొట్టమొదట ఇదే స్కూల్ నుండి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. శిక్షణా తరగతుల్లో ఎంతో ఉత్సాహంగా, క్రమశిక్షణతో నేర్చుకునేందుకు బాగా కష్టపడి ప్రతిభ కనబరచిన విద్యార్థినులను డి.ఎస్.పి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసేలా సహకరించిన స్కూల్ ఉపాధ్యాయులు, కరాటే శిక్షణా ఇచ్చిన మాస్టర్లకు పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శక్తి టీం ఇంచార్జ్ ఎస్.ఐ కె.పి.బి వెంకటరెడ్డి, హెడ్‌మాస్టర్ విజయ భాస్కర్, శక్తి టీమ్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక జ్ఞాపకాలతో మురిశారు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజీ (కడప) 1985-89 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. కెఎస్ఆర్ఎం ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఘన కార్యక్రమం జరిగింది.ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ప్రముఖ స్థానాలలో స్థిరపడిన వారు, విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు సుదీర్ఘకాలం తర్వాత ఒకే వేదికపై చేరి, మధుర జ్ఞాపకాలను నెమరేసుకుంటూ, హర్షాతిరేకాలతో కలుసుకున్నారు. విద్యా జీవనాన్ని గుర్తు చేసుకుంటూ, తమ కాలేజీ గురువులను ఘనంగా సన్మానించారు. వారందరికి జ్ఞాపికలను అందజేశారు.ఈ "ఫ్రెండ్స్ @ 40 – ఫ్రెండ్స్ అట్ దీ బెస్ట్" అనే పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, ఇది జీవితాంతం గుర్తుండిపోయే మధుర ఘట్టమని పేర్కొన్నారు. అల్యూమ్ని అసోసియేషన్ తరపున 2017 నుంచి ప్రతీ ఏడాది ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.5000 నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా రూ.7,000 చొప్పున నగదు బహుమతులను అందజేశారు. మొత్తం 20 మంది విద్యార్థులకు రూ.1 లక్ష నగదు బహుమతులుగా ఇవ్వడమేగాక, ఉద్యోగ అవకాశాలపై సమాచారం కూడా అందించారు. ఈ ఉత్సవంలో కాలేజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కరస్పాండెంట్ కందుల రాజేశ్వరి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.ఎన్. ప్రసాద్, అల్యూమ్ని డీన్ అమర్నాథ్ రెడ్డి, ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సీ. వి. కృష్ణా రెడ్డి, బాలాజీ, శ్రీకాంత్, శ్రీనివాసరావు, విద్యా సాగర్, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు మంది జూదరులు అరెస్టు

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి ఉత్తర్వుల మేరకు హెడ్ కానిస్టేబుల్ వెంకటరాయులు పోరుమామిళ్ల పట్టణం కొలిమివీధిలోని కంప చెట్ల వద్ద మంగతాయి అను జూదం ఆడుతున్న ఐదు గురు వ్యక్తులను అరెస్ట్ చేస్డి వారి వద్ద నుండి రూ. 6,700ల నగదును, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు.

సూర్య www.suryaa.com

KADAPA కడప జిల్లా

21 - 09 - 2025 ఆదివారం

# పులివెందుల ప్రాంత అభివృద్ధి వైయస్ కుటుంబ ఆలోచనలే

## అధికారం పొందినప్పటి నుండి పులివెందులకు ఏమేర నిధులు ఇచ్చారో టిడిపి నాయకులు తెలియజేయాలి

## ఆరోపణల మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై పెడితే ప్రజలు ఆనందిస్తారు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల ప్రాంత అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు జగన్మోహన్ రెడ్డి ల ఆలోచనలే కారణమని, అధికారం పొంది నేటికి 18 నెలలు కావస్తున్న పులివెందుల ప్రాంత అభివృద్ధికి ఏ మేరకు నిధులు తెచ్చారు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేయాలని, గత ప్రభుత్వంపై ఆరోపణలు మాని అభివృద్ధిపై దృష్టి సారిస్తే ఈ ప్రాంత ప్రజలు ఆనందిస్తారని వైకాపా గాయకులు కుంభకపల్లి నారాయణస్వామి మరియు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చంద్రమౌళిలు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పులివెందుల అభివృద్ధి సంబంధించి వక్ర భాష్యాలు పలుకుతున్న తెదేపా నాయకులపై వారు మండిపడుతూ నిర్మాణం లో ఉన్న సిటీమాల్ కు కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్నా కూడా ఒక్క ఇటుక కు నిధులు ఇవ్వని ప్రభుత్వంలో పులివెందుల టీడీపీ నాయకులు ఉండటం సిగ్గుచేటని, జగన్ మోహన్ రెడ్డి రాజీనామా గురించి కాకుండా,పులివెందుల నడిబొడ్డున శ్రీ వేంకటేశ్వర స్వామి సాక్షిగా టీడీపీ అధికారం లోకి వస్తే పాడా ను కొనసాగిస్తామని చెప్పి మాట తప్పిన చంద్రబాబు ను రాజీనామా చేయమని పులివెందుల టీడీపీ నాయకులు ఒత్తిడి చేయాలని, పులివెందుల ప్రాంతం తిరిగి అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి వస్తే తప్ప ఈ చంద్రబాబు ప్రభుత్వం పులివెందుల అభివృద్ధికి ఒక్క పైసా కూడా ఇవ్వదు అని , టీడీపీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పకుండా నిధులు తెచ్చే మార్గం ఆలోచిస్తే బాగుంటుందని, సిటీమాల్ నిర్మిస్తున్న కేసిపి ఇన్ఫ్రా కంపెనీ కి 10 కోట్ల బిల్లు బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తూ టీడీపీ నాయకులు లేనిపోని అవాస్తవాలు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుతూఉన్నారని,కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత మంత్రి నారాయణ పులివెందుల మోడల్ టౌన్ అధికారులను రెండు మార్లు పిలిపించుకుని నిధులు ఇవ్వకుండా , చంద్రబాబు పులివెందులకు నిధులు ఇవ్వద్దు అన్నారు అంటూ పులివెందుల ను అవమానించి ఖాళీ చేతులతో వెనక్కు పంపిన ఘనత మీ టీడీపీ నాయకులదని,పులివెందుల ప్రాంత ప్రజలకు వైయస్ కుటుంబానికి మధ్య ఉన్న అనుబంధమే ఈ ప్రాంత అభివృద్ధికి ప్రధాన కారణమని, పులివెందుల అంటే వైఎస్ కుటుంబం, వైయస్ కుటుంబం అంటే పులివెందుల అనే రీతిలో ప్రజలు విస్వసీయత తో ఉన్నారని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గ బీసీ విభాగం కన్వీనర్ కార్తీక్, సోషియల్ మీడియా కన్వీనర్ జహీర్ పాల్గొన్నారు.

# పుల్లివీడులో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం పుల్లివీడు పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా చెట్లు నాకే కార్యక్రమాన్ని పుల్లివీడు సర్పంచ్ తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మాబు రెడ్డి సచివాలయం సిబ్బంది పుల్లివీడు పంచాయతీ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఈసందర్భంగా తిమ్మారెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడాలని సచివాలయ సిబ్బందికి పంచాయతీ గ్రామ ప్రజలకు సర్పంచ్ పేర్కొన్నారు.

# హరితాంధ్ర ప్రదేశ్ నిర్మాణమే మన లక్ష్యం

## ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం నేడు పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యక్షతన, స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కో ఆర్డినేటర్ డాక్టర్ బోవిళ్ల నరసింహారెడ్డి మరియు యన్ యస్ యస్ విభాగం కో ఆర్డినేటర్ మల్లిఖార్జున ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో వంద మొక్కలను బొటానికల్ గార్డెన్లోనూ, కళాశాల ఆవరణలోనూ నాటడం జరిగింది.ఈ కార్ర్యమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు,మరియు అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింహాద్రిపురంలో అమ్మవారి దసరా ఉత్సవాలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలో శ్రీ గ్రామదేవత పెద్దమ్మ తల్లి అమ్మవారి దసరా ఉత్సవాలను 11 రోజులు నిర్వహిస్తున్నట్లు ఫిజియోథెరపీ సాయికుమార్ మరియు ధర్మకర్త శివకుమార్ తెలిపారు సింహాద్రిపురం మండల ప్రజలు అందరూ ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని ఆశిస్తున్నాను. సింహాద్రిపురం మండలం ప్రజలు అందరూ సుఖ శాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఎల్లవేళలా ఉండా లని గ్రామదేవత అమ్మవారిని నమస్కరించుకుంటు నాకు ఇంతటి అవ కాశం ఇచ్చిన సింహాద్రిపురం మండల ప్రజలకు రుణపడి ఉంటానని తెలియజేస్తున్నాను.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

## నగర చైర్ పర్సన్ ఎం, మేరి, కమిషనర్ ప్రహల్లాద




**కమలాపురం మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా కృషి చేయాలని నగర పంచాయతీ చైర్పర్సన్ మార్పురి మేరి మరియు కమిషనర్ ప్రహ్లాద్ అన్నారు. శనివారం స్థానిక వేదాస్ పాఠశాలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పచ్చదనాన్ని పెంపొందించడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు. చెట్లే మనకు ప్రాణాధారం అని ప్రతి ఒక్కరూ ఒక ఒక చెట్టును నాటి దారిని సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వం, నగర పంచాయతీ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు బాధ్యత అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.మొక్కల పెంపకం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి చెట్ల పెంపకం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ శానిటేషన్, సెక్రటరీలు, మెప్మా సిబ్బంది, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలస పాడు పి.హెచ్.సిలో స్వచ్ఛంద్ర - స్వర్ణాంధ్ర



**కలసపాడు మేజర్‌న్యూస్ :** రాష్ట్రప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రతినెల మూడవ శనివారం జరుగుతున్న స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగ కలస పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ శైలజ డాక్టర్ సాయితేజ ఆధ్వర్యంలో చెట్లు నాటి సిబ్బందితో కలసి పరిసరాలు శుభ్రం చేసి హాస్పిటల్ పరిసరాలలో ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, ప్లాస్టిక్ బాటిల్స్ లేకుండా శుభ్రం చేశారు.శనివారం థీమ్ లో బాగంగా హరిత ఆంధ్ర ప్రదేశ్, అడవుల పెంపకం ద్వారా పచ్చ ధనాన్ని ప్రోచహించడం ఆహార పదార్థాల వ్యర్థాల ద్వారా ఎరువుగా మార్చే ప్రక్రియ గురించి అవగాహ కల్పించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమం లో ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల ఆశలు వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

## ఎంపీడీవో మహబూబ్




**కలసపాడు మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కలసపాడు ఎంపీడీవో మహబూబ్ బీ కోరారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబడిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడో శనివారం నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడుగ్రీన్ ఆంధ్రప్రదేశ్ థీమ్ గా నిర్వహిం చడమైనది. కలసపాడు మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల నందు మొక్కలు నాటించి వాటి యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేసి ప్రతి ఇంటికి ఒక మొక్కను నాటుకోవాల్సిందిగా తెలియజేస్తూ తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా తెలియపరచడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ తెల్లవాడు గ్రామపంచాయతీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించి మొక్కలు నాటి వాటి యొక్క ఆవశ్యకత గురించి తెలుపడమైనది. ఈ కార్యక్రమంలో తెల్లపాడు తెదేపా నాయకులు రోసిరెడ్డి ఈశ్వర్ రెడ్డి ఉపాధి సిబ్బంది ఈసీ పీర్ భాష టెక్నికల్ అసిస్టెంట్ సరస్వతి ఫీల్డ్ అసిస్టెంట్ రామ లక్ష్మయ్య ప్రజలు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు

## నివేదిక పంపి రైతులకు న్యాయం చేస్తాం



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** గత రెండు రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ అధికారి శివశంకర్ రెడ్డి లు పరిశీలించారు. శనివారం అధిక వర్షపాతం నమోదైన కుమ్మరాంపల్లి, అలిరెడ్డిపల్లి గ్రామాల్లోని దెబ్బతిన్న వరి, బెండ, టమోటా, వంగ పంటలను రైతులతో కలిసి సందర్శించారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు వంద ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు వెల్లడించారు. దెబ్బతిన్న పంటలు, సంబంధిత రైతుల వివరాలు సేకరించి ఉన్నతాధికారుల పంపి తగిన న్యాయం చేస్తామన్నారు. అలాగే శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించే పంటల వివరాలు ఇప్పటికే పంట నమోదు ప్రక్రియకు అనుసంధానం చేశామని, అధిక వర్షాలకు నష్టం వాటిల్లిన వివరాలు నివేదించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పర్యావరణ సమతుల్యతకు మొక్కలు ప్రాణధారం

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మానసిక వికాసం, పర్యావరణ సమతుల్యతకు మొక్కలు ప్రాణాధారమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన సముదాయాల వద్ద పరిసరాల పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం అని నినాదాలు చేశారు. అనంతరం మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ సుధాకర్, అధ్యాపకులు శ్రీకాంత్ రెడ్డి, సుధాకర్, కిరణ్మయి, తేజేంద్ర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వై.వి.యూ.లో క్యాంపస్ డ్రైవ్

**19.మందికి ప్రోగ్రాం డెవలపర్ ఉద్యోగాలు**

**రూ..3 నుంచి రూ. తొమ్మిది లక్షల వార్షిక వేతనంతో నియామకం**

**నియామకపు పత్రాలను అందజేసిన వై.వి.యూ. వీ.సీ.**




పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : యోగివేమన విశ్వవిద్యాలయం ప్లేస్ మెంట్ రైరెక్టర్ ఆచార్య విజయ భారతి ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన క్యూ- స్పైడర్ కంపెనీవారు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఎం.సీ.ఏ, ఎమ్మెస్సీ కంప్యూటర్స్, ఎమ్మెస్సీ డేటా సైన్స్ విద్యార్థులు 80 మంది హాజరయ్యారు. బెంగళూరు క్యూ- స్పైడర్ కంపెనీ ప్రతినిధులు ఐశ్వర్య, అరుణిమ లు అభ్యర్థులకు రాత పరీక్ష , గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన 19 మందిని ప్రోగ్రామింగ్ డెవలపర్ ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీని వాసరావు నియామకపు పత్రాలను అందజేశారు. పీజీ చదువుతూ ఉండగానే రూ.3 నుంచి 9 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు పొందడం ప్రశంసనీయమని వారి అభినందించారు. ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ భారతి ప్రత్యే క శ్రద్ధను ప్రశంసించారు. కుల సచివులు ఆచార్య పద్మ, ప్రిన్సిపల్ ప్రొఫె సర్ టి. శ్రీనివాస్ ఉద్యోగార్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ సెల్ సభ్యులు డాక్టర్ కే.లలిత, డాక్టర్ రెడ్డయ్య, డాక్టర్ గణేష్ నాయక్, డాక్టర్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పరిశుభ్రతను పాటించండి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, ఇంటిచుట్టూ పరిశుభ్రతను పాటించాలని సిండికేట్ రైతు సేవా సహకార పరపతి సంఘం అధ్యక్షులు పాశం మారుతీకుమార్ అన్నారు. స్వచ్ఛభారత్ -స్వర్ణాంధ్రప్రదేశ కార్యక్రమంలో భాగంగా శనివారం మైదుకూరు సిండికేట్ రైతు సేవా సహకార పరపతి సంఘం ప్రాంగణంలో అయన మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. సీఎం చంద్రబాబు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛభారత్ - స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చారన్నారు. ఈ సందర్బంగా ఆయన పచ్చదనం పరిశుభ్రత ప్రధానమైందని ప్రతి ఒక్కరూ దానిని పాటించాలని కోరారు. చెట్లు మొక్కలు పర్యావరణానికి మనిషి మనుగడకు ఎంతగానో ఉపయోగకరమన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలి

### ఆర్ఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటి ప్రశాంత్

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కడప నగరంలోని స్థానిక కోటిరెడ్డి సర్కిల్ వద్ద ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో శనివారం నాడు 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేస్తూ నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని ఇప్పటికే విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే కళాశాలలో సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని, అడిగితే ఫీజు కట్టాల్సిందే అని విద్యార్థుల పైన ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని ఆ ఒత్తిడి భరించలేని విద్యార్థులు సర్టిఫికెట్స్ వదిలేసి ఉపాధి పనికి, కూలి పనికి, పోయే పరిస్థితి కళ్లగట్టెట్టు రాష్ట్రంలో జరుగుతా ఉందని దీనిపైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి లోకేష్ వెంటనే స్పందించి విద్యా రంగం లో కీలకమైన సమస్య ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే రిలీజ్ చేసే ప్రయత్నం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ




సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఫీజు రియంబర్స్మెంట్ పై చర్చించి అధికారికంగా రిలీజ్ చేస్తామని ప్రత్యేక ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ధర్నాలు నిర్వహిస్తామని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పెద్దజొన్నవరం , చల్లభసాయపల్లె గ్రామ హెల్త్ కేంద్రాలలో స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్

### ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ షేక్. రోషిణి, డాక్టర్ హేమలత

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని పెద్ద జొన్నవరం , చల్ల బసయపల్లి విలేజ్ హెల్త్ కేంద్రం ల యందు స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాంను వైద్యాధికారులు డాక్టర్ రోషణి, డాక్టర్ హేమలత గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్త్రీలకు అన్నీ రకాల వైద్య సేవలు అందించారు ,స్త్రీలకు ఏ విధమైన ఆరోగ్య పరీక్షలు అవసరం అయినా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని మరియు ప్రధాన మంత్రి జన్మదిన సందర్భంగా ప్రారంభించిన ఈ పథకాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకొని, ఈ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని ఆదేశించడం జరిగినది. ఈ ప్రోగ్రాం ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్ లలో జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమం లో గర్భవతులు బాలింతలకు చెకప్, వ్యాధి నిరోధక టీకాలు వేయడం , అసంక్రమిత వ్యాధుల పరీక్షలు భాగంగా రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు 18 సంవత్సరాలు పైబడిన వారికి నిర్వహించడమైనది మరియు ఆయుష్మాన్ భారత్ లో భాగంగా పి ఎం జె ఏ వై కార్డ్ ఆన్లైన్, కౌమార బాలికలకు రక్తహీనత పరీక్షలు, రుతుక్రమ పరిశుభ్రత గురించి తెలియజేయుట జరిగింది పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహారం గురించి



అంగన్వాడీ సూపర్వైజర్ వరలక్ష్మి తల్లులకు తెలియజేయుడ మైనది. ఈ కార్యక్రమంలో, ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ ,విజయ కుమారి, శాంతకుమారి ,, సూపర్ విసర్స్ శివగాంగరాజు, సువర్ణ, మల్లేశ్వరమ్మ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ శ్రావణి, శారదా, ఏఎన్ మ్స్ చెన్న కృష్ణమ్మ, వసుంధర,ఆశా కార్య కర్తలు, అంగన్వాడీ టీచర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## స్వచ్ఛంద్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం

**డాక్టర్ కావ్య మాధురి**



చాపాడు, మేజర్‌న్యూస్ : స్వచ్ఛంద్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమంను విజయవంతం చేయాలని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కావ్య మాధురి తెలియజేశారు. మండల పరిధిలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వచ్ఛంద్రా - స్వర్ణంద్రా కార్యక్రమంలో భాగంగా శనివారం కొన్ని చెట్లు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ కావ్య మాధురి మాట్లాడుతూ మన ఇల్లు శుభ్రంగా ఉంచుకోవాలని, మన గ్రామాన్ని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛమైన ఆంధ్రా, ఆరోగ్యమైన ఆంధ్ర చేయాలని, చెత్తను చెత్తబుట్టలో వేయాలని,ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని, మన ఊరే మన స్వర్ణాంధ్ర మన చేతులే శుభ్రాంధ్ర, స్వచ్ఛం చేస్తే వ్యాధులు దూరం, శుభ్రమైన వాతావరణం వ్యాధులు లేని జీవనం, స్వచ్ఛంద్రా లక్ష్యం ప్రతి ఒక్కరి బాధ్యత, అని సిబ్బంది చే నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య సూపర్ వైజర్ టి.ప్రసాద్, యంఎల్ హెచ్ పి కీర్తి, ఏ ఎన్ యం లు శోభారాణి, వనజ, ఆరోగ్య మేరీ, ఆశా కార్యకర్త సావిత్రి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పచ్చదనం ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం

**విద్యార్థులతో ర్యాలీ- శానిటేషన్ కార్యక్రమాలు**

**డిడిఓ మైథిలీ ముఖ్య అతిథిగా..**



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రలో భాగంగా సెప్టెంబర్ నెలలో పచ్చదనం ఆంధ్రప్రదేశ అనే థీమ్‌తో వల్లూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి, ఇందులో భాగంగా వల్లూరు గ్రామ పంచాయతీ నందు జరిగిన కార్యక్రమంలో కడప డివిజనల్ డెవలప్మెంట్ అధికారి మైథిలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, వల్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి, పచ్చదనం మరియు శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు, అనంతరం విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు, గ్రామంలో శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించి పరిసరాలను శుభ్రంగా ఉంచే కార్యక్రమానికి పురోగమించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రఘురామ్, డిప్యూటీ ఎంపీడీఓ శ్రీధర్, ఉపాధి హామీ పథకం ఏపిఓ సుధారాణి, పంచాయతీ సెక్రటరీ సుబ్బారాయుడు తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## 37 చౌక దుకాణాలకు కొత్త ఈపాస్ మిషన్లు

### తహసిల్దార్ యెమ రెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం లోని 37 చౌక దుకాణాలకు కొత్త ఈపాస్ మిషన్లు అందజేశారుఅని తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చౌక దుకాణాలకు నూతనంగా ఈపాస్ యంత్రాలను పంపిణీ చేస్తున్న సందర్భంగా దువ్వూరు మండలంలోని 37 చౌక దుకాణాలకు కొత్త ఈపాస్ యంత్రాలను పంపిణీ చేశారు. రేషన్ షాప్ లోని బియ్యము తో పాటు నిత్యవసర సరుకులు రేషన్ కార్డు లోని లబ్ధిదారులతో వేలిముద్రలు వేయించుకుని పంపిణీ చేయాలని ఆయన తెలిపారు. అలాగే కొత్తగా రేషన్ కార్డులు కూడా త్వరలో పంపిణీ చేయడం జరుగుతుందని సంజీవరెడ్డి తెలిపారు.

## బద్వేల్,గోపవరం తాసిల్దారు ఆధ్వర్యంలో బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** భారత ఎన్నికల సంఘం, న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు శనివారం స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి బద్వేల్ వారి అధ్యక్షతన రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, బద్వేల్ నందు బద్వేల్ తాసిల్దారు మరియు గోపవరం తాసిల్దారు వారి నిర్వహణలో బద్వేల్ నియోజకవర్గంలోని బిఎల్ఓలకు 2002 వ సంవత్సరం ఓటర్ల జాబితాలోని ఓటర్లను 2025 ఓటర్ జాబితాలోని ఓటర్లగా నమోదు అయ్యి ఉన్నారో లేదో పరిశీలించవలసిందిగా ఆదేశిస్తూ శిక్షణా కార్యక్రమమును నిర్వహించడం జరిగినది. అలా 2002 ఓటర్ లిస్ట్ నందు మరియు 2025 ఓటర్ లిస్ట్ నందు ఖచ్చితముగా ఓటరుగా నమోదయి ఉన్న వారి వివరములను రెండు రోజుల లోపల పూర్తిచేసి కార్యాలయమునకు సమర్పించవలసినదిగా సమావేశ ముకు హాజరైనబిఎల్ఓలకు తెలియజేయడమైనదిఅని సంబంధిత అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సిబ్బంది బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి యువత స్వదేశీ ద్వారా సంపన్నం కావాలి - బికె సౌజన్య



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రతి యువత వ్యసనం నుండి విముక్తి పొంది స్వదేశీ ద్వారా సంపన్నం కావాలని బికె సౌజన్య సూచించారు. బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో శ్రీ విద్యా జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా కేంద్ర యువ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బ్రహ్మకుమారీస్ తో సంయుక్తంగా నిర్వహిస్తున్నదే వికసిత్ భారత్ కోసం నషాముక్త యువత కార్యక్రమం నిర్వహించారు. ముందుగా యువతను మాదకద్రవ్యాల నుండి పలు రకాల వ్యసనాల నుండి దూరం చేసే సరైన దిశా నిర్దేశాన్నిస్తూ నశాముక్తభారత్ గా వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తూ 123 ఆధ్యాత్మిక సంస్థలతో నేడు దేశవ్యాప్తంగా వేలాది కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతను జాగృతం చేస్తున్నట్లు ఓం శాంతి భవన్ నిర్వాహకురాలు బి కె శాంత వివరించారు. అనంతరం రాజయోగ ట్రైనర్ బి కె సౌజన్య మాట్లాడుతూ విదేశీ వస్తువులపై విలాస వస్తువులపై ఆధారపడటం కూడా మనిషిని బానిసగా చేస్తుందని వర్తమాన సమయంలో చిన్న వయసు నుండే చాలా మంది పొగాకుకు మద్యం మాదకద్రవ్యాలు వంటి పలు రకాల వ్యసనాలకు బానిసలై తమను తాము మానసిక శారీరక రోగగ్రస్తులుగా అవుతూ ఉన్నారు అని ఈ వ్యసనాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తూ కర్తవ్యాన్ని విస్మరింపచేసి సమాజాన్ని బలహీనం చేస్తున్నాయని వివరించారు. ప్రతి యువత వ్యసనం నుండి విముక్తి పొంది స్వదేశీ ద్వారా సంపన్నమైనప్పుడే భారతదేశం విశ్వ గురువు అవుతుందని తెలిపారు. ఆత్మ నిర్భర్ దేశానికి దేశ స్వావలంబనకి యువత కీలక పాత్ర అని తెలిపారు. దేశం కోసం దేహ త్యాగం చేసిన ఎందరో యువకులను ఆదర్శంగా తీసుకొని సరైన లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని సర్వ వ్యసనాలను తొలగించుకొని స్వీయ క్రమశిక్షణను అలవర్చుకోవటానికి రాజయోగం ఎంతగానో ఉపకరిస్తుందని రాజయోగ సాధన తో సకారాత్మక చింతన పెరుగుతుందని ఉన్నతమైన భావాలు వ్యక్తిత్వంతో గొప్ప భవిష్యత్తును నిర్మించుకోవచ్చన్నారు. విద్యార్థుల చేత రాజయోగ సాధన చేయించి వికసిత భారత్ కై ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, ప్రిన్సిపల్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ రామ్మోహన్ పాల్గొన్నారు.

# లింగాల సొసైటీ ఆవరణంలో స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర

### సొసైటీ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల సొసైటీ ఆవరణంలో స్వచ్ఛ భారత్ స్వచ్ఛంద్రా ఈ కార్యక్రమం భారత ప్రభుత్వం ప్రారంభం 2014 అక్టోబర్ 2 రెండవ తేదీన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి మోడీ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం ముందుకు తీసుకెళ్లారు. డిఎలెసిఓ, సత్యానందం మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, పచ్చదనం పెంపొందించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ముఖ్య లక్ష్యాలు. ప్రతి నెలా నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రుల ఆవరణల్లో మొక్కలు నాటుతారు. ఈ కార్యక్రమాలు ప్రజలలో పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడమే కాకుండా, రాష్ట్రంలో పచ్చదనం, పరిశుభ్రతను మెరుగుపరుస్తాయి. స్వచ్ఛ భారత్ – స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా మొక్కలు నాటడంపై మంచి ఆలోచన కార్యక్రమాన్ని ఆయన అన్నారు. కమల మాట్లాడుతూ స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుంది. రాష్ట్రం పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నందున మొక్కలు నాటడం కీలకమైనది. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాల్లో భాగంగా మొక్కలు నాటడం జరుగుతుంది. ఆమె అన్నారు. సిఐ, శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలలో, పాఠశాలల్లో, ఆసుపత్రుల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచుతారు. ఇది కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాదు, ప్రజలలో



పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే ఒక పెద్ద కార్యక్రమం. అని ఆయన అన్నారు. సొసైటీ అధ్యక్షుడు కర్ణ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా రాష్ట్రంలో పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ మెరుగుపడతాయి. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఈ కార్యక్రమాలను చురుగ్గా ప్రోత్సహిస్తుంది. ఆయన అన్నారు. సొసైటీ బ్యాంక్ సీఈఓ వినోద్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రోత్సహిస్తారు.ఈ మొక్కలు పచ్చదనాన్ని పెంచడమే కాకుండా గాలి నాణ్యతను మెరుగుపరుస్తాయి. ప్రజలు స్వచ్ఛత, పచ్చదనం పెంపునకు కట్టుబడి ఉండాలని, ఈ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని ఈ మొక్కలు నాటడం జరుగుతుందన్నారు.

## బిజెపి సేవా పక్షోత్సవాల్లో భాగంగా రక్తదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్రమోది జన్మదినాన్ని పురస్కరిం చుకొ ని ఏర్పాటు చేసిన రక్తదానం కార్యక్రమంలో పాల్గొని, రక్తదానం చేయడ మైనది, ఈ సందర్భంగా బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోది జన్మదినం సెప్టెంబర్ 17 మొదలుకొని 15 రోజుల వరకు "" సేవా పక్షోత్సవాలు"" పేరుతో సేవా కార్యక్రమాలు చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం కడప నగరం లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బా రెడ్డి ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో లో పాల్గొని రక్తదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, బాలకృష్ణ యాదవ్, లక్ష్మీనారాయణ రెడ్డి, చేపూరి శారదమ్మా, అంబిక, కళ్యాణ్ రాజు, శివ ప్రసాద్, బీజేవైఎం నాయకులు విజయ్, ఓబిసి నాయకులు ప్రభు కుమార్, రామ కృష్ణ, ఎస్సీ మోర్చా నాయకులు హరి కృష్ణ, చాగలమర్రి ఓబులేసు,కేశవ మరియు ఇతర నాయకులు పాల్గొనడం జరిగినది.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్నట్లు పశు వైద్య ధనసహాయకుడు పెంచలయ్య తెలిపారు. మండలంలోని రావులపల్లె గ్రామంలో గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పశువైద్య అధికారి లక్ష్మయ్య వారి ఆధ్వర్యంలో చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో భా గంగా 4 నెలలు దాటిన ప్రతి పాడి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయిం చాలని అన్నారు. పశువులకు తీవ్రమైన జ్వరం, నీరసం రావడం,నోటి నుండి తీగలవలె చొంగ రావటం, నోరు మరియు కాలు గిట్టల మధ్య పుండ్లు, కొద్ది పాటి ఎండకు కూడా రోప్పడం, చూడి పశువులు ఈసుకుపోవటం వంటి వ్యాధి లక్షణాలు ఉంటాయని వ్యాధి వల్ల కలిగే నష్టాలు కూడా పాల ఉత్పత్తి, పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం –రైతుకు ఆర్థిక నష్టం ఉంటాయని అన్నారు. పాలు త్రాగే దూడల్లో మరణాలు సంభవిస్తాయన్నారు. వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవటం జరుగుతుందన్నారు. దూడల్లో మరణాలు నివారించి,ఆరోగ్యంగా ఎదగడానికి ఈ టీకాలు ఉపయోగప డుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది శ్రీనివాసులు, సురేం ద్ర, హేమనాథ్, బాలకృష్ణ పాల్గొన్నారు.

## 22న శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో గాయత్రి మహా యజ్ఞం

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని శివాలపల్లి గ్రామంలో వంక ఒడ్డున వెలసిన శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయంలో ఈనెల 22వ తేదీన ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కడప జిల్లా గాయత్రి పరివార్ సభ్యులతో త్రికుండియ గాయత్రి మహా యజ్ఞాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం నిర్వాహకులు పొట్టి పాటి ప్రతాప్ రెడ్డి తెలిపారు. దేవాలయం పునః ప్రతిష్టాపన జరిగి 41 రోజులు మండలం పూర్తయినందున శ్రీ విశ్వ వాసు నామ సంవత్సరం దక్షిణ యానం శరత్ ఋతు ఆశ్వీజ మాసం శుక్ల పాడ్యమి సోమవారం రోజు గాయత్రి మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని శివాలపల్లి గ్రామ ప్రజలు భక్తుల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ గాయత్రి మహా యజ్ఞంలో పాల్గొన్నవారు సాంప్రదాయ వస్త్రధారణతో వచ్చి పాల్గొనవలసిందిగా నిర్వాహకులు కోరారు.

## ఉద్యోగాలు ఎంపికైన ఎస్సార్ఐటీ విద్యార్థులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగాపురంలో వున్న సా యి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం చెన్నైకి చెందిన క్యూంగ్సిన్ ఇండస్ట్రియల్ మదర్సన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు గ్రాడ్యుయేట్ ట్రైని ఇంజనీర్ ఉద్యోగాల కు బీటెక్ ఫైనల్ ఇయర్ అన్ని బ్రాంచుల విద్యార్థులకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో ఈసీఈ 14, ఈఈఈ 8, సివిఎస్ఈ 2 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి మూడు లక్షల వేతనం ఇవ్వబడుతుందని టి.పి.ఓ జె.సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డి లు మరియు అధ్యాపకులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## మొట్టమొదటిసారిగా వరుణ్ హైస్కూల్లో ఐఐటి పరీక్షలు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠంలో మొట్ట మొదటి సారిగా ఇవి రమణారెడ్డి సారధ్యంలో వరుణ్ స్కూల్ నందు టార్గెట్ ఫౌండేషన్ వారిచే హైదరాబాద్ కేకేఆర్ విద్యాసంస్థల నందు పనిచేసిన పొంగూరు రామయ్య ఆధ్వర్యంలో శనివారం ఐఐటి పరీక్ష నిర్వహించడం జరిగింది . అలాగే అతి త్వరలోనే బ్రహ్మంగారిమఠంలో ఐఐటి ఇనిస్టిట్యూట్ కూడా ప్రారంభం అవుతుందని వారు తెలిపారు.

# తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో తప్పిపోయిన ఇద్దరు బాలురను గంటలోనే గుర్తించి వారి తల్లిదండ్రులకు పోలీసులు అప్పగించారు కడప తాలూకా సి.ఐ టి.రెడ్డెప్ప వివరాలు మేరకు ఇలా ఉన్నాయి. నగరంలోని ఐ.టి.ఐ సర్కిల్ వద్ద ఉన్న సాయిబాబా స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు టి. కౌశిక్ కుమార్ రెడ్డి, ఎస్.ప్రణయ సాయి రెడ్డి లు ఇద్దరు స్నేహితులు. ఈనెల 19వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం స్కూల్ నుండి వెళ్లిపోయినట్లు, ఎంత వెదికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం శుక్రవారం సాయంత్రం తాలూకా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని తాలూకా సి.ఐ వివరించారు. ఫిర్యాదు వచ్చిన తక్షణమే జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో తాలూకా సి.ఐ టి.రెడ్డెప్ప ఆధ్వర్యంలో ఆచూకీ కోసం పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి నగరం నలుమూలల గాలింపు చర్యలు చేపట్టారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నగరంలోని సి.సి టివి దృశ్యాలను సేకరించారు. స్కూల్ నుండి ఇద్దరు విద్యార్థుల కదలికలను క్రమ పద్ధతిలో విశ్లేషించారు. కీలకమైన ఆధారాలను సేకరించి కేవలం గంట వ్యవధిలోనే విద్యార్థులను తిరుపతి రైల్వే స్టేషన్ లో ఉన్నట్లు గుర్తించారు. పోలీస్ సిబ్బందిని తక్షణమే తిరుపతి రైల్వే స్టేషన్ కు పంపి విద్యార్థులను సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. తప్పిపోయిన ఇద్దరు బాలురను అతి కొద్ది సమయంలోనే శ్రమించి, గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చిన కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తాలూకా సి.ఐ టి.రెడ్డెప్ప, ఎస్.ఐ తాయార్ హుస్సేన్, సిబ్బందిని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం ఎంపీడీవో వెంకటరమణయ్య




ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మొక్కలు నాటిపర్యావరణాన్ని కాపాడుదామని ఎంపీడీవో వెంకటరమణయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని సున్నపురాల పల్లె గ్రామంలోని ఎంపీపీ పాఠశాల ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్, గ్రీన్ ఏపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మనమందరం ఒక బాధ్యతగా చెట్లను కాపాడాలని అన్నారు. అనంతరం ఎంపీపీ పాఠశాల,అంగన్వాడి ఆవరణంలో మొక్కలు నాటి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 వరకు ఆరోగ్య శిబిరాలు : డిఎంహెచ్ఓ



కడప టౌన్, మేజర్‌న్యూస్: జిల్లాలో ఈనెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు జరిగే "స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా అన్ని సామాజిక ఆరోగ్యాకేంద్రాలలో, ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలలో, పట్టణ ఆరోగ్యకేంద్రాలలో, విలేజ్ హెల్త్ క్లినిక్స్ లలో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ నాగరాజు తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్స్ తో మహిళలకు, కిషోరబాలికలకు, చిన్న పిల్లలకు ఆరోగ్యాశిబిర్యాలలో ఆరోగ్యాపరీక్షలు, చికిత్సలు జరుగుచున్నందున ప్రతి ఒక్క మహిళ, గర్భవత్తులు, కిషోర బాలికలు, పిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు ఈనెల 17 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకు జిల్లాలో ఆరోగ్య శిబిరాలలో మహిళలు, గర్భవతులు, కిషోరబాలికలు, పిల్లలు క్రింద తెలిపిన విధముగా ఆరోగ్యపరీక్షలు, చికిత్సలు పొందారు. ఈనెల 2 వతేదీ వరకు వివిధ ఆరోగ్య శిబిరాలలో జరిగే ఆరోగ్య సేవలను ఆరోగ్య కార్యకర్తలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆశా కార్యకర్తల ద్వారా తెలుసుకొని దగ్గరలోని ఆరోగ్య శిబిరాలలో ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారి డాక్టర్.కె.నాగరాజు తెలిపారు.

# వై.వి.యు.లో మెగా "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర"

### 150 ఎర్రచందనం మొక్కలు నాటిన వైవియు అధ్యాపకులు విద్యార్థులు




పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో 'మెగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర' కార్యక్రమాన్ని శనివారం బొటానికల్ గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 ఎర్ర చందనం మొక్కలు ఇక్కడ నాటుతున్నామంటే భవిష్యత్తులో విశ్వవిద్యాలయానికి అది సంపద అన్నారు. మొక్కలు నాటక పోవడం వల్ల కార్బన్ డయాక్సైడ్ పెరిగి ఓజోన్ పొర దెబ్బతింటుందని తద్వారా అనేక సమస్యలు వస్తాయన్నారు. విశ్వవిద్యాలయ ఉద్యోగులు బృందంగా ఏర్పడి తక్కువ వాహనాల్లో ప్రయాణించాలని కోరారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు వాటిని రక్షించాలన్నారు. బొటానికల్ గార్డెన్ డైరెక్టర్ ఆచార్య ఎ. మధుసూదన్ రెడ్డి, స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె. లలిత, ఎన్. ఎస్ ఎస్ సమన్వయకర్త డాక్టర్ వెంకట్రామిరెడ్డి, విశ్రాంత జిల్లా అటవీ శాఖ అధికారి ఖాదర్ వల్లి, ఎన్ఎస్ఎస్ పలు యూనిట్ ల ప్రోగ్రాం ఆఫీసర్లు, వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు..

# శుభ్రత మీద ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి




వేంపల్లె, మేజర్‌న్యూస్: శుభ్రత ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలని, పారిశుధ్యం, స్వచ్ఛత, పర్యావరణం మీద ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని స్థానిక పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వచ్ఛత పై ఇఓ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం కన్నతల్లి లాంటిదని, ప్రాణుల మనుగడ పర్యావరణంపై ఆధారపడి ఉంటుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని కోరారు. అలాగే పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉండగలమన్నారు. ప్రస్తుతం నెలకొన్న సిజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ రామ్మోహన్ రెడ్డి, హెచ్ఎం శివమునెమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెట్లను నాటుదాం వారి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని కాపాడుకుందాం!

### రెవిన్యూడివిజనల్అధికారి చంద్రమోహన్, మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి. బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప.



బద్వేల్. మేజర్‌న్యూస్: చెట్లను నాటుదాం వారి సం రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని కాపాడుకుందాం అని రేపటి తరానికి ఆరోగ్య వంతులుగా జీవించేందుకు పకృతి గాలినిఅందజేస్తుంది అని రెవిన్యూ డివిజనల్ అధికారిచంద్రమోహన్.మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సంయుక్తంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర అనే నినాదంతో ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంలోభాగంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లి చెక్కర ఫ్యాక్టరీ సమీపమా ప్రధాన రహదారి యందు ఆర్డిఓ చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి బద్వేల్ మండల రెవెన్యూ అధికారి భాస్కర్ రాజు గోపవరం రెవెన్యూ అధికారి త్రిభువన్ రెడ్డి బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప ఫారెస్ట్ రేంజర్ సిబ్బంది తదితరులు పాల్గొని చెట్లను నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శనివారంచెట్లను నాటి వాటిని సంరక్షించడంతో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ సిటీగా చరిత్ర పుటల్లలేకి లిక్కించబడాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా తమ తమ గృహాల ముందు చెట్లను నాటడం వల్ల మంచి ఆక్సిజన్ వాయువులు రావడం వల్ల ఆరోగ్యవంతమైన శరీరం వ్యాధుల బారిన పడకుండా చెట్ల నుండి వచ్చే స్వచ్ఛమైన గాలి వలన మన కుటుంబ సభ్యులు అనారోగ్య బారిన పడకుండా కాపాడుకోవచ్చు అన్నారు. చెట్లను నాటే కార్యక్రమం ప్రతి ఒక్కరుదత్తత తీసుకొని నాటిన మొక్కలనుసంరక్షించుకోవాలన్నారు. అనంతరం ప్రధాన రహదా రీ కూడలి నందు మానవహారం నిర్వహించి ప్రతి ఒక్కరి చేత ఆంధ్రప్రదేశ్ స్వర్ణ భారత్ స్వచ్ఛ భారత్ కార్యక్రమం దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చేందుకు ప్రతి ఒక్కరం ఉన్నత స్థానంలో చేసేందుకు ప్రతి ఒక్కరము బాధ్యత వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది రెవిన్యూసిబ్బంది మునిసిపల్ అధికారులు సిబ్బంది అదేవిధంగా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహన పొగ గొట్టాలు ధ్వంశము - కేసు నమోదు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప నగరంలో ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దాలు వచ్చే పొగ గొట్టాలను బిగించుకొని వీధులలో రోడ్ల పైన ప్రజలకు ఇబ్బందికరంగా శబ్ద కాలుష్యం చేస్తూ తిరుగుతున్న కొంతమంది యువకులను నగర ట్రాఫిక్ పోలీసులు పట్టుకొని శబ్ద కాలుష్యం చేసే పొగకోటాలను స్వాధీనం చేసుకున్నారు వీటిని శనివారం కడప డిఎస్పి వెంకటేశ్వర్లు ట్రాఫిక్ సిఐ జావీద్ ఎస్ఐ జయరాములు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర రోడ్డు రోలర్ తో తొక్కించి వాటిని ధ్వంసం చేశారు, ఈ సందర్భంగా డిఎస్పి విలేకరులతో మాట్లాడుతూ నగరంలో గత పది రోజులుగా అనేక ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అధిక శబ్దాలు చేస్తూ తిరుగుతున్న కొంతమంది యువకుల ద్విచక్ర వాహనాలను పట్టుకొని వారిపై కేసుల నమోదు చేసి వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు, మోటర్ వాహనాల చట్టం నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు కంపెనీ సైలెన్సర్లు కాకుండా వాటి స్థానంలో భారీ శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగించుకొని రోడ్డుపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, సిఐ జావీద్ మాట్లాడుతూ ఇలాంటి శబ్దాల వల్ల ప్రజలు అసౌకర్యానికి గురి కావడమే కాకుండా శబ్ద కాలుష్యం ఏర్పడుతుందన్నారు, ఇలాంటి వాటి వల్ల ఇతరులు ఏకాగ్రత లోపించి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు బిగించుకొని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు, ద్విచక్ర వాహనదారులు కంపెనీ తో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వారితోపాటు మార్పు చేసిన మెకానికులపై క్రిమినల్ చర్యలు ద్విచక్ర వాహనదారుడికి మూడు నెలల జైలు పదివేల వరకు జరిమానాలతో పాటు మూడు నెలల పాటు లైసెన్సు రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు, అనంతరం ఎస్ఐ జయ రాములు మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వల్ల వారి భవిష్యత్తును వారే చేతులారా నాశనం చేసిన వారు అవుతారన్నారు, నగరంలో వాహనాలు ఎక్కడబడితే అక్కడ పార్క్ చేస్తే వెహికల్ వీల్ లాక్స్ తో పాటు చట్టపరమైన కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,